ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 17, నవంబర్ 2024 16 పేజీలు



## గ్రూప్3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

16వ పేజీలో...



# దేవాలయాలపై పాలకుల.. నిర్లక్ష్యం

ఎన్నికల్లో గెలిచారు.. పదవులు పొందారు..

నేతల మధ్య సఖ్యత లేని వైనం

ఆలయ కమిటీలకు మోక్షమెప్పుడు

8వ పేజీలో...

శాంత మూర్తి భద్రాద్రి శ్రీరామ చంద్రులు మోన దీక్ష చేస్తున్నారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి పాలకుల నిర్లక్ష్యాన్ని నిలదీస్తున్నారు. పాల్వంచ పెద్దమ్మతల్లి ఆగ్రహంతో ఊగిపోతోంది. పోలేపల్లి మరెమ్మ తల్లి నిర్లక్ష్యంపై నీలదీస్తోంది. పాలకులు అధికార పీఠాన్ని అధిరోహించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారే కానీ, తమకు మాత్రం పాలవర్గాల కమిటీలను ఏర్పాటు చేయడం లేదని భక్తుల మనోభావాలను దెబ్బతిస్తున్నారని దేవతలు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో 225 దేవాలయాలు ఉండగా, వాటిలో ప్రధానమైన దేవాలయాలు భద్రాద్రి రామలయంతో కలిపి 16 ఆలయాలు ఉన్నాయి. ఈ దేవాలయాలకు ఖమ్మం జిల్లాలో 4755.3 ఎకరాల భూమి ఖమ్మం జిల్లాలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 9636.02 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి ద్వారా ఏటా కౌలు ఆదాయం 1.75 కోట్ల ఆదాయం లభిస్తోంది. ఇంత ప్రసిద్ధిగాంచిన ఆలయాలను గత బిఆర్ఎస్,కాంగ్రెస్ పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

# ఉద్యోగాల పేరిట రూ. రెండు కోట్ల వసూలు

2 లో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నలుగురిపై కేసు నమోదు

కేరళ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎఫ్ ఐ ఆర్



8వ పేజీలో...

# గులాబీ నేతల్లో.. అంతర్మథనం

## అధ్యక్షుల మార్పుతో వచ్చిన విభేదాలు

కన్వీనర్ల నియామకంపై పెదవి విరుపు

వలస వచ్చిన నేతలకే అందలం..

రేగా నిర్ణయంపై వ్యతిరేక గళం

పార్టీ కార్యక్రమాలకు దూరంగా నేతలు

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ మారే ఆలోచనలో కొందరు నాయకులు..

చర్ల : ప్రభాతవార్త

గులాబీ గుసగుసలు మొదలయ్యాయి.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి నైరాశ్యం ఒకవైపు ఉండగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం అసెంబ్లీ సీటు గెలుచుకున్నామన్న ఆనందం నాయకుల్లో కార్యకర్తల్లోను ఎంతోకాలం నిలువలేదు. నియోజక వర్గంలో పార్టీకి కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటాడు అనుకున్న తెల్లం తెల్లవారే సరికి పార్టీ ఫిరాయించి కాంగ్రెస్‌లో చేరడంతో

# అబూబ్‌మడ్‌లో ఎన్‌కౌంటర్



16వ పేజీలో...

ఐదుగురు మావోయిస్టులు మృతి

మృతుల్లో ఇద్దరు మహిళలు

ఆయుధాలు స్వాధీనం

# మావోయిస్టుల కుట్రను భగ్నం చేసిన భద్రతా బలగాలు

16 లో..

భామ్రాగడ్ తాడ్‌గావ్ మధ్యలో పార్లకోట నది వంతెనపై అమర్చిన ఐఈడీలను వెలికితీత

# అదుపుతప్పిన ఆహార వస్తువుల ధరలు

**కిలో ఎల్లిపాయలు 400 రూపాయలు**

**కిలో కందిపప్పు 180 రూపాయలు**

**10. 87 శాతానికి చేరిన ఆహార ధరల సూచి**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాం... కూలీల కొనుగోలు శక్తి పెంచుతాం... ఆకాశంలో ఉన్న ధరలను నేల మీదకు దించుతాం... ఇవన్నీ ఎన్నికల సందర్భంలో పార్టీలు వినిపించిన నినాదాలు, ఇచ్చిన వాగ్దానాలు... ఎన్నికలు అయిపోయాయి అధికారం చేతికి వచ్చింది ఆకాశంలో ఉన్న ధరలు నేల మీదకు దిగలేదు... కనీసం అంతులేకుండా పెరిగిపోతున్న ధరలను అదుపు చేసే చర్యలు కూడా తీసుకున్న దాఖలాలు కనిపించవు... జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) నివేదిక ప్రకారం వినియోగదారుల ఆహార ధరల సూచి ఒక్కసారిగా 10.87 శాతానికి చేరింది.. అంతులేకుండా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల పరిస్థితిని చూసి పేద మధ్యతరగతి ప్రజలు వామ్మో ఇవేమీ దారులు అంటూ గుండెలు బాదుకునే పరిస్థితి నెలకొంది. ఇటీవల కాలంలో నిత్యం ప్రజలు వినియోగించే ఆహార వస్తువుల ధరలు అంతులేకుండా పెరిగిపోయాయి. ప్రధానంగా వంట నూనెలో గా ఉపయోగించుకునే తక్కువ ధరకు లభించే పామోలిన్ ఆయిల్ లీటర్ ప్యాకెట్ ధర 135 రూపాయలకు చేరింది. ఇక సన్ఫ్లవర్ ఆయిల్



ఫ్రీడం ఆయిల్ ప్యాకెట్ ధర 145 నుంచి 150 వరకు విక్రయిస్తున్నారు. ఇదిలా ఉంటే ఉల్లి ఉల్లిపాయలు కిలో 65 రూపాయలు పలుకుతుండగా, ఎల్లిపాయలు ధరలు ఒక కేజీ 400 రూపాయల కు విక్రయిస్తున్నారు. ఇక కందిపప్పు కనీస రకం 130 రూపాయలు నుంచి ఫైన్ క్వాలిటీ కందిపప్పు నూట తొంబై రూపాయల వరకు విక్రయిస్తున్నారు. పెసరపప్పు 130 రూపాయలు కిలో ఉండగా మైదాపిండి కిలో 47 రూపాయలు ఇక గోధుమపిండి 65 రూపాయలు బియ్యం కిలో కనీస ధర 45 నుంచి 60 రూపాయల వరకు పలుకుతున్నాయి. ..... ధరల నియంత్రణకు ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు లేవు...! అడ్డగోలుగా పెరిగిపోతున్న ధరలను నియంత్రణలో పెట్టేందుకు అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ తీసుకున్న ప్రత్యేక చర్యలు ఏమి కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. ఎన్నికల సందర్భంలో ఓట్ల కోసం వచ్చిన ఆయా పార్టీల అగ్ర నేతలు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తామని తమ ప్రభుత్వం వస్తే ధరలు అదుపులోకి తెస్తామని చేసిన వాగ్దానాలు ఎంత మాత్రం నెరవేర్చడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. అన్ని వస్తువులు కొంతమంది కార్పొరేట్ వ్యాపారుల సిండికేట్ పరిధిలో ఉంచుకొని ధరలను ఇష్టానుసారంగా వ్యాపార సంస్థలు పెంచుతున్నాయని వాటిపై ప్రభుత్వాలు పట్టు బిగించి అదుపు చేయడంలో విఫలమయ్యాయని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు కూలి నాలి చేసుకొని జీవించే పేద వర్గాలకు శాపంగా మారాయి. అనేకమంది సొంత ఇల్లు కూడా లేని పేదలు తాము సంపాదించిన కూలి డబ్బుతో ఇంటి కిరాయి చెల్లించలేక ఈ ధరల్లో జీవించటం కష్టంగా మారిందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసి అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పేద వర్గాలకు రేషన్ కార్డు పై నిత్యావసర వస్తువులను సబ్సిడీ ధరలకు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే తక్కువ ధరకు సన్న బియ్యం ఇచ్చే పథకం తీసుకువచ్చారు కానీ అది పూర్తిగా అమలు జరగడం లేదు అదే విధంగా తక్కువ ధరకు కందిపప్పు ఇచ్చే స్కీం కూడా తీసుకొచ్చినప్పటికీ అది ప్రచారానికి మాత్రమే పనికొస్తుంది తప్ప వినియోగదారుల దరి చేరడం లేదు. ప్రభుత్వాలు ధరల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే వచ్చే ఎన్నికల్లో ఫలితం అనుభవించక తప్పదని కొందరు హెచ్చరిస్తున్నారు.

## ఉద్యోగాల పేరిట రూ రెండు కోట్ల వసూలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నలుగురిపై కేసు నమోదు**

**కేరళ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎఫ్ ఐ ఆర్**

ప్రభాతవార్త, పినపాక నియోజకవర్గం

యునైటెడ్ కింగ్డమ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ 19 మంది నిరుద్యోగులను నమ్మించి నట్టేట ముంచిన పలువురి పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నరసరావుపేట, కేరళ రాష్ట్రం త్రిసూర్ జిల్లా ఎరుపట్టి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. మొత్తం 9 మంది నిందితులు 19 మంది వద్ద సుమారు రెండు కోట్ల రూపాయల మేర నిరుద్యోగుల వద్ద నుంచి యూకే దేశంలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఈ డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. వీరిలో నలుగురు నిందితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలానికి చెందినవారు కాగా మిగిలినవారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా చెందినవారు ఉన్నారు. ప్రధాన నిందితులుగా అశ్వాపురం చెందిన నలుగురు వ్యక్తులు ఒకే కుటుంబానికి చెందిన వారిగా ఎఫ్ఐఆర్లో పోలీసులు తెలిపారు. గుంటూరు అరండల్ పేటలో ఫ్లై అబ్రాడ్ సొల్యూషన్ పేరుతో కన్సల్టెన్సీ నిర్వహిస్తున్న గొల్లపూడి మనోజ్ కుమార్ ద్వారా 19 మంది నిరుద్యోగులు అశ్వాపురం కు చెందిన ముప్పారపు సురేఖ చౌదరి,వారి కుటుంబ సభ్యుల పేరిట ఉన్న వివిధ అకౌంట్ లలో ఈ డబ్బులు చెల్లించినట్లు తెలిసింది. ఈ క్రమం లో డబ్బులు చెల్లించిన నిరుద్యోగులు ఉద్యోగాల కోసం మనోజ్ ను పదే పదే సంప్రదించిన నేపథ్యంలో మోసం బయట పడింది. డబ్బులు వసూలు కార్యక్రమం లో 19 మంది నిరుద్యోగులు వీరి వలలో చిక్కి ఒక్కొక్కరు రూ 12 లక్షల మేర నిందితులకు ఇచ్చినట్లు బాధితులంతా పోలీసులకు తెలిపారు. గొల్లపూడి మనోజ్ కుమార్ ను ఉద్యోగాల కోసం పదేపదే సంప్రదించగా ఉద్యోగాలకు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకున్న సురేఖ చౌదరి వారి కుటుంబ సభ్యులు మనోజ్ కుమార్ ను బెదిరించటంతో గుట్టు బయటపడింది ఈ కార్యక్రమం మొత్తం కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ జిల్లా ఎరుపట్టి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్సన్ ఇన్సిరాన్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఫర్ యూకే అనే సంస్థ పేరిట జరిగినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు ఆంధ్రప్రదేశ్ కేరళ రాష్ట్రాల్లో వేరువేరుగా నమోదైన ఈ కేసుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వ్యక్తులు ఉండటంపై స్థానికులు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు

# గ్రూప్-3 పరీక్షకు సర్వం సిద్ధం

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,నవంబర్16,(ప్రభాతవార్త):*

నేడు జిల్లావ్యాప్తంగా జరిగే గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 21పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా 7592మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు 21, రూట్ ఆఫీసర్లు 6, జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులు 24, ఫ్లయింగ్ స్క్వాడ్ 10, ఐడెంటిఫికేషన్ అధికారులు 86మంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు జరిగే పాఠశాలలు, కాలేజీలకు లోకల్ హాలిడే ప్రకటించినట్లు తెలిపారు. పరీక్షకేంద్రాల్లో నిరంతరం విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. అంగవైకల్యం ఉన్న వారికి గ్రౌండ్ ఫ్లోర్‌లో, స్క్రైబ్ అవసరం ఉన్న వారికి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష పత్రాలు తరలించే సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అధికారులు సరైన సమయంలో బయోమెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను సందర్శించే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లేనిన్‌వత్సల్‌టోప్పో, వీరబ్రహ్మచారి, రిజినల్ కోఆర్డినేటర్ బలరాంనాయక్, ఆర్డీవో కృష్ణవేణి, గ్రూప్-3 ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



## టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు అంతా సిద్ధం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

*ములుగు జిల్లా ప్రభాత వార్త,*

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 9 సెంటర్లను ఏర్పాటు చేయగా మొత్తము 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజ౦ుపుతున్నారని, 750మంది పురు షులు,1422 మహిళలు, ఒక్కరు ట్రాన్స్ జెండర్ అభ్యర్థి కూడా పరీక్షకు హాజరవుతున్నారన్నారు. పరీక్షలు పగడ్బందీ నిర్వహణకు నోడల్ ఆఫీసర్,రీజినల్ కోఆర్డినేటర్,పోలీస్ నోడల్ ఆఫీసర్ ఇద్దరు రూట్ ఆఫీసర్స్, ఆరుగురు జాయింట్ రూట్ ఆఫీసర్లు, ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, చీఫ్ సూపరిడెంట్లు, అబ్జర్వర్లు,డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు,ప్రెస్సింగ్ స్టాఫ్,పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. దీనితోపాటు జిల్లా కలెక్టరేట్లో మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశామని తెలియజేశారు.పరీక్ష రాసే అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజు ఫోటో అంటించిన హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఐడెంటిఫికేషన్ ప్రూఫ్ తీసుకొని రావలసి ఉంటుందని తెలిపారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనగా మొబైల్ ఫోన్స్, బ్లూటూత్, క్యాలిక్యులేటర్, గడియారాలు, ఆభరణాలు,షూస్, టోపీ మొదలగునవి తీసుకుని రావద్దని సూచించారు. మూడు పేపర్లు గల ఈ పరీక్ష 17వ తేదీ ఉదయము 10.00 నుండి 12.30 వరకు మొదటి పేపర్, మధ్యాహ్నము 3.00 నుండి 5.30 మధ్యాహ్నం రెండవ పేపర్ ఉంటుంది.18వ తేదీ ఉదయము 10.00 నుండి 12.30 మధ్యాహ్నం మోడల్ పేపర్ ఉంటుంది. అభ్యర్థులు ఉదయం పేపర్ కు 8.30 నుండి 9.30 మధ్యన, మధ్యాహ్నం పేపర్1.30 నుండి 2.30 మధ్యన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఉదయము 9.30 తర్వాత మధ్యాహ్నము 2.30 తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని తెలిపారు. అభ్యర్థులు దీనిని గమనించి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ముందుగానే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. అంతే కాకుండా, పరీక్షా కేంద్రాల లో తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు.

## బొగ్గు రవాణా టిప్పర్లతో ఎదురవుతున్న ఇబ్బందులు

*వడికూడ,(ప్రభాతవార్త):*

పరకాల హుజూరాబాద్ రహదారిలో బొగ్గు రవాణా టిప్పర్లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటి అతి వేగంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.టిప్పర్లను అతి వేగంగా నడపడంతో టిప్పర్‌పై కప్పిన



టార్పిలిన్లు గాలికి లేగిసి బొగ్గు రోడ్డు మీద పడిపోతుంది.రహదారిలోని గ్రామాల కూడళ్లలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల వద్ద బ్రేకులు వేసినపుడు బొగ్గు కింద పడి బొగ్గు చూరలాగ మారి వాహనాల వెళ్లేటపుడు విపరీతమైన నల్లటి డస్ట్ వస్తుంది.దీంతో పలు రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని అక్కడి స్థానికులు ఆందోళన చెందుతున్నారు.అంతే కాకుండా వాటి వెనకాల వెళ్లే వాహనాల అద్దాల మీద కూడా పడుతుందని వాహనదారులు చెబుతున్నారు.నియంత్రించాల్సి న సంబందిత అధికారులు పట్టించుకోకపోవడంతో టిప్పర్లను అతి వేగంగా నడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబందిత అధికారులు స్పందించి బొగ్గు రవాణా టిప్పర్ల వేగాన్ని నియంత్రించి ప్రజలకు ఇబ్బం దులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# తిప్పనపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఘటనా స్థలంలోనే తండ్రి కొడుకు మృతి

చంద్రుగొండ ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ శివారు వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు ఘటన స్థలంలోనే మృతిచెందారు... గ్రామస్తులు పోలీసు వారి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం కొత్తపాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో





పురోహితులుగా విధులు నిర్వహిస్తున్న చిలుమూరి సతీష్ కుమార్ శర్మ అతని భార్య లక్ష్మీ హిమబిందు, అలాగే 10 సంవత్సరాలు వయసు గల కుమారుడుతో కొత్తగూడెం నుంచి వీఎం బంజర వైపు వెళుతుండగా తిప్పనపల్లి గ్రామ శివారులో ఆగి ఉన్న ట్రాక్టర్ ను బలంగా ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోని తీవ్ర గాయాలతో సతీష్ కుమార్ శర్మ అతని కుమారుడు మృతి చెందగా తీవ్ర గాయాలైన



ఆమె భార్యను వెంటనే స్థానికులు కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న, చేరుకొని ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి. విచారణ చేపట్టారు.

# గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- కూనంనేని సమక్షంలో 50 కుటుంబాలు సీపీఐలో చేరిక**

**- సభ్యత్వం చేర్పింపు సకాలంలో పూర్తి చేయాలి**

**- నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల, మైలారం ఏజెన్సీ గ్రామాల నుంచి 50 కుటుంబాలవారు శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐలో చేరారు, వీరికి ఎర్ర కండువాకప్పిన అనంతరం పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అందించి ఆహ్వానించారు. ఈ సందర్బంగా గట్టుమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని మారుమూల ఏజెన్సీ పల్లెలు సిపిఐ పక్షమేనని, అనాదిగా ఏజెన్సీ గిరిజన ప్రజలకు, గిరిజనేతర పేదలకు సిపిఐ



అండగా నిలిచి వారి దైనందిన జీవితంలో భాగస్వామ్యమైందని అన్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆదుకున్నామని, ప్రజల్లో మమేకమై సేవలందించిన ఫలితంగానే ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ఎన్నికల సమయంలో వచ్చి వెళ్లే రాజకీయపార్టీల నాయకులను ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ పునరుద్ధరణ, చేర్పింపు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని, నియోజకవర్గ పరిధిలో సకాలంలో పూర్తి చేసి జిల్లా కేంద్రానికి అందించాలని, సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీల్లో వసంతోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి నిర్విరామంగా



శ్రమిస్తున్నానను, అనతికాలంలోనే సమస్యలు లేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు. కల్తీ అర్జున్, మేడ్ హనుమంతు, గులాం అజ్జు, గంగారావు సురేష్, బాండ కృష్ణ, బాడిశ రవి తదితరుల నేతృత్వంలో 50 కుటుంబాల వారు సిపిఐలో చేరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, కుంజా రాంబాబు, జోగా రాంబాబు,కారం జనార్దన్, దేవరగట్ల రాంబాబు, దేరంగుల సత్యం, చక్రపాణి, శ్రీరాంరెడ్డి, కంటెం రాజశేఖర్, కోడి లింగయ్య, వంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డిసిహెచ్ఎస్ రవి బాబు పై విచారణ

## - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం డిసిహెచ్ఎస్ రవిబాబుపై హైదరాబాద్ లోని వైద్య విధాన పరిషత్ కమీషనర్‌ను తను చేసిన ఫిర్యాదుపై శనివారం విచారణ జరిగినట్టు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ తెలిపారు.నోటిఫికేషన్ లేకుండా చేసిన అక్రమ నియామకాలు, నియామకాల్లో రూల్ ఆఫ్ రోస్టర్ విధానం పాటించకపోవడం, బదిలీలు, డిప్యూటేషన్లు,తన సమీప బంధువును అక్రమ పద్ధతిలో నియమించడం, టెండర్ ప్రక్రియ లేకుండా నిర్వహించిన పనులు మరియు సామాగ్రి కొనుగోలు తదితర అంశాలపై తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ కు ఆగస్టు 8వ తేదీన లిఖితపూర్వకంగా పిర్యాదు చేయగా కమీషనర్ ఆదేశాలపై విచారణ అధికారిగా సూపరింటెండెంట్ డి.హెచ్.క్యూ.హెచ్.ఎస్ ఖమ్మం.కె.రాజశేఖర్ గౌడ్ మరియు వారికి ఎం.సత్యనారాయణ,ఎల్.సునీల్ కుమార్,సి.ఏచ్. రత్నాకర్ రావు సహాయ సిబ్బంది గల అధికారులతో భద్రాద్రి జిల్లా డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్ హాస్పటల్ కార్యాలయం నందు విచారణకు హాజరయ్యి విచారణ అధికారికి తన వద్ద గల సమాచారం అందజేయడం జరిగిందన్నారు.

# కామేపల్లిలో సీపీఎం రాస్తారోకో

## ముచ్చర్ల, ఏన్కూరు ప్రధాన రహదారిలో మరమ్మత్తు పనులు తక్షణమే చేపట్టాలని డిమాండ్

*కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*

సీపీఎం పార్టీ కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు.ముచ్చర్ల, ఏన్కూరు ప్రధాన రహదారి పై గంటపాటు రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.... ముచ్చర్ల నుండి ఏన్కూరు వెళ్ళే రహదారి దెబ్బతినడంతో ప్రయాణీకులు,ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.వాహనదారులు గుంతల కారణంగా కింద పడి గాయాలు పాలవుతున్నారని వాపోయారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్సరాల కాలంలో ఎక్కడ పిడికెడు మట్టి కూడా పోయలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం కావస్తున్న ప్రజా సమస్యలపై దృష్టి లేదని ఆయన విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం,సంబంధిత అధికారులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నిమ్మవాగు నుండి మద్దులపల్లి వరకు రోడ్డు పూర్తిగా డ్యామేజ్ అయిందని తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు.లేని పక్షంలో ప్రభుత్వ కార్యాలయాలు,ప్రజా ప్రతినిధులను ముట్టడిస్తామని ఆయన అన్నారు.ఈ రాస్తారోకో కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి,మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను, గుండా వెంకట్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు అడప ఉపేందర్, వరికొల్లు లక్ష్మీనారాయణ, లాల్యతండా శాఖ కార్యదర్శి లావుడ్యా వీరన్న, సైదులు, ప్రయాణీకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# నేరాలు-దారుణాలు

## వెంకట్యాతండా వద్ద రోడ్డు ప్రమాదం... ఐదుగురికి తీవ్ర గాయాలు..



*టేకులపల్లి, ప్రభాతవార్త:*

టేకులపల్లి మండలంలోని బేతంపూడి పంచాయతీ వెంకట్యాతండా వద్ద శనివారం భారీ రోడ్డు ప్రమాదంలో కారులో వెళ్తున్న ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. టేకులపల్లి మండలంలోని వెంకట్యాతండా ములమలుపు వద్ద టేకులపల్లి నుంచి ఇల్లందు వైపు వెళ్తున్న సింగరేణి



వెహికిల్‌ను హైదరాబాద్ నుంచి భద్రాచలం వెళ్తున్న కారులో వెళ్తున్న యువకులు రోహిత్, కిరణ్, దీప్తి, ప్రవళిక, కీర్తిలు సింగరేణి వాహనం ఎదురెదుగా ఢీకోట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్రగాయాలయ్యాయి.టేకులపల్లి పోలిసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108లో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.సంఘటన స్థలాన్ని పరిశిలించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదం కారణాలను,కారు ప్రయాణికులకు పరిస్థితిని తెలుసుకున్నారు. మలుపు వద్ద జాగ్రత్తలు పాటించాలిని వాహదారులకు కోరారు.

# హామీలన్ని వెంటనే అమలు చేయాలి



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు డిసెంబర్ 9 లోపు పెంచకంటే, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని,ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్సి కేస్ ) బ్రాంచ్ నాయకులు భూక్యా రమేష్ హెచ్చరించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో జరిగిన మీటింగ్ లలో భూక్యా రమేష్... మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని చెప్పి సంవత్సర కాలం పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం కూడా కార్మికుల శ్రమను గౌరవించకుండా, వేతనాలు పెంచకుండా, ఈఎస్ఐ అమలు చేయకుండా, ఏడవ తేదీలోపు జీతాలు ఇవ్వకుండా, కార్మికుల కడుపులు కొడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పనిచేస్తున్న పని స్వభావాన్ని బట్టి నైపుణ్యం కలిగిన పనులు ఎలక్ట్రిషన్, సివిల్, వర్క్ లో బెల్ట్ క్లీనింగ్, డ్రైవింగ్ వంటి అనేక పనులు నైపుణ్యం కలిగి ఉన్నప్పటికీ వేతనాలు అన్ స్కల్డ్ ఇస్తున్నారని వారందరికీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు శ్యాం కుమార్ నందిపాటి రమేష్ గుగులోత్ సత్రం ప్రభాకర్ భాస్కర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# అవిశ్రాంత శ్రామికులు జర్నలిస్టులు

## -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

అవిశ్రాంత శ్రామికులు జర్నలిస్టులు అని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ఉద్ఘాటించారు. శనివారం జాతీయ జర్నలిస్టు డేను పురస్కరించుకుని స్థానిక గ్రాండ్ ఇన్ లాడ్జిలో సీనియర్ పాత్రికేయుడు పూనెం ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాత్రికేయులుగా సేవలందించి పరమపదించిన పాత్రికేయులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ... ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి జర్నలిస్టులేనని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలన్న, ప్రజ సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయాలన్న జర్నలిస్టులదే



ప్రధాన పాత్ర అని కొనియాడారు. అటువంటి జర్నలిస్టులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందని, భద్రాచలం నియోజకవర్గ జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు వచ్చేందుకు కృషి అన్నారు. ప్రైవేటు పాఠశాల, కళాశాల, ఆసుపత్రులలో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ వచ్చేందుకు సహకరిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల కోరిక మేరకు పట్టణంలో ప్రెస్‌క్లబ్ భవనం కొరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చర్చించి స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానని, భవన నిర్మాణం కోసం నా వంతు 25 శాతం సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో అతిథులుగా పట్టణ ఎస్సైలు విజయలక్ష్మి, పి.వి.ఎన్.రావులు హాజరయ్యారు. పాత్రికేయుడు నంద సభాధ్యక్షుడిగా వ్యవహరించగా, సీనియర్ పాత్రికేయులు బి.వి.రమణారెడ్డి, తోటమళ్ళ బాలయోగి, కాకరాల శర్మ, వసంత్ ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం

## -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




నిరుపేదలు పొట్టకూటి కోసం నానా కష్టాలు పడుతున్న తరుణంలోనే అనారోగ్య సమస్యలు సంభవించి మరింత బాధలకు గురి చేస్తాయని, అటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన వారికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా అందజేశారు. చర్ల, వాజేడు మండలాలకు చెందిన రాముకు రూ.15వేలు, శ్రీసుబాబుకు రూ.17,500లు, వంశీకృష్ణకు రూ.60వేలు మంజూరు అయినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల నాయకులు రత్నం రమాకాంత్, అరికెల తిరుపతిరావు, ఎం.డి.నవాబ్, నాగేంద్ర, వెంకట్, సరియం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 27న జరిగే బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం భారత్ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ భద్రాచలం మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ .. ఈనెల 27వ తేదీన జరిగే భద్రాచలం మండల జనరల్ బాడీ సమావేశం మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణం జనరల్ బాడీ సమావేశం సందర్భంగా గులాబీ మయం అవ్వాలని భద్రాద్రి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తి అని మరోసారి చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు పక్క రాష్ట్రాల ప్రచారం చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు అయ్యేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్,రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ పార్లమెంట్ సభ్యురాలు, మహబూబాద్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, జిల్లా పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ నాయకులు తాండ్ర వెంకటరమణ, చర్ల దుమ్ముగూడెం మండల పార్టీ కన్వీనర్లు దొడ్డి తాతారావు,కనితి రాముడు ,తదితరులు పాల్గొనే ఈ జనరల్ బాడీ సమావేశంలో గులాబీ సైన్యం అంతా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు బత్తుల నరసింహులు, కోలరాజు ,అయినాల రామకృష్ణ, అంబటికర్ర కృష్ణ, ఏడుకొండలు, బాడిస నాగరాజు ,కీసర యువరాజు, కాపుల సూరిబాబు, బద్ది బాబి ,ఆకోజు పృధ్వి ,రాసాల శివ, డానియల్ ప్రదీప్, రవి వర్మ, ఇమంది నాగేశ్వరరావు, రాజుదేవర నాగరాజు ,మహిళా నాయకులు ప్రియాంక, గౌస్య, ఇమామ్ కాసిం, బాబు ,నాని, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి, బిహెచ్ఇఎల్ ఆర్టీసీ సర్వీసులను పునర్దించాలి

## -ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సీపీయం వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం నుండి కుకట్‌పల్లి, బిహెచ్ఇఎల్‌కు వెళ్లే ఆర్టీసీ సర్వీసులను రద్దు చేయడంతో విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వెంటనే ఆ రెండు సర్వీసులను పునర్దించాలని కోరుతూ సిపి(ఐ)ఎం భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గద్దం స్వామి మాట్లాడుతూ ... గత 20 ఏళ్ల నుండి నడుస్తున్న సర్వీస్‌లను అర్థాంతరంగా ఆపివేయటం సమంజసం కాదని అన్నారు. ఈ చర్యతో భద్రాచలం ఏజెన్సీ నుండి హైదరాబాద్‌కి వెళ్లి విద్య నేర్చుకుంటున్న విద్యార్థులతో పాటు సాఫ్ట్వేర్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో కూడా ప్రైవేట్ ట్రావెల్ సర్వీసులు కుప్పలు తిప్పలుగా పెరిగిపోతుంటే ఆర్టీసీ వారు ఉన్న సర్వీస్ ను కూడా రద్దు చేయటం ఏంటని ప్రశ్నించారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం నుండి నిమ్స్ ఆసుపత్రికి వెళ్లాలన్న విద్యార్థులు మైత్రివనం వంటి కోచింగ్ సెంటర్లకు వెళ్లాలన్న ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని అన్నారు. ఆర్టీసీ అధికారులు వీలైనంత త్వరగా సర్వీస్‌ను పునర్దించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం ఆర్టీసీ డీఎం తిరుపతి మాట్లాడుతూ .. త్వరలోనే చర్చించి నిర్ణయం తీసుకుంటామని సిపిఎం బృందానికి హామీ ఇచ్చారు. ఈ సర్వీస్ల వల్ల వచ్చే లాభనష్టాలపై సుదీర్ఘంగా చర్చించి కచ్చితంగా ఈ ప్రాంత ప్రయాణికులకు లబ్ధి చేకూరే నిర్ణయాన్ని తీసుకుంటామని అన్నారు. ప్రయాణికుల రక్షణతో పాటు వారి సౌకర్యమే ఆర్టీసీ ప్రధాన ఎజెండా అని కచ్చితంగా ప్రయాణికులకు కావలసిన సర్వీస్ లను నడిపించే బాధ్యత మాపై ఉందని మేనేజర్ తిరుపతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, ఎర్రం శెట్టి వెంకట్రామారావు, పారిల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం హైదరాబాద్‌కు చెందిన గుండ్లపల్లి నియంత స్రవంతి దంపతులు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# నిషేధిత గంజాయి పట్టివేత

## -ఇద్దరు వ్యక్తులు అరెస్టు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



నిషేధిత గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు శనివారం అరెస్టు చేశారు. దుమ్ముగూడెం పోలీసులు వివరాల ప్రకారం.. దుమ్ముగూడెం మండల పరిధిలోని మధ్వపురం గ్రామ శివారులో దుమ్ముగూడెం పోలీసులు వాహన తనిఖీలు చేపడుతుండగా ఒక ట్రాలీ ఆటోలో గంజాయిని తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతూరు మండలానికి చెందిన ఎనమలగండ్ల సొంబయ్య, అశ్వాపురం మండలానికి చెందిన కోడి రాంబాబు అనే వ్యక్తులతో పాటు సుమారు రూ.6లక్షలు విలువ చేసే 26.810కేజీల గంజాయిని, రూ.6,100 నగదు, 2 సెల్ ఫోన్‌లను, ట్రాలీ ఆటోను పోలీసులు స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన ఇద్దరు వ్యక్తులతో పాటు మరికొంతమందితో కలిసి ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతం నుంచి నిషేధిత గంజాయి కొనుగోలు చేసి తెలంగాణ ప్రాంతానికి రహస్యంగా సరఫరా చేస్తున్నట్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున వారిని అరెస్టు చేస్తున్నట్లు దుమ్ముగూడెం సిఐ తెలిపారు.

**-నిషేధిత మాదక ద్రవ్యాలు విక్రయించిన, కొన్న కఠిన చర్యలు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డ్రగ్స్ రహిత తెలంగాణకు విఘతం కలిగించేలా ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాలు అమ్మిన, కొన్న, సరఫరా చేసిన, వినియోగించిన, నిల్వ ఉంచిన, సాగు చేసిన, మాదక ద్రవ్యాలకు సంబంధించి ఏ ఇతర కార్యక్రమాలలోనైన పాలు పంచుకుంటే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటమని దుమ్ముగూడెం సీఐ అశోక్ బాబు హెచ్చరించారు. అటువంటి నిషేధిత మాదక ద్రవ్యాల సమాచారం ఎవరికైనా తెలిస్తే దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం సీఐ సెల్‌నెం: 8712682115, ఎస్ 1 దుమ్ముగూడెం: 8712682118, ఎస్ఐ 2 దుమ్ముగూడెం: 8712682117 నెంబర్లకు సమాచారం అందించాలని దుమ్ముగూడెం సీఐ ప్రజలకు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలంలో అనారోగ్యంతో మృతిచెందిన పలు కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కనితి రాముడు, కోకన్వీనర్ ఎండి.జానీపాషాలు శనివారం సందర్శించి, మృతదేహాలకు నివాళులుఅర్పించారు. బట్టిపాక గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన యువకుడు కంగాల వెంకటేష్, కొత్తమారేడుబాక గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కుంజ రామ చిట్టి, పెద్ద నల్లబెల్లి గ్రామానికి చెందిన పునెం రామకృష్ణ మృతదేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. ఆ కుటుంబాలకు సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కునితి కామేశ్వరరావు, మోతికూరి శ్రీకాంత్, జిలకర్ర గంగరాజు, వరస పగడరాజు, పునెం రాజేష్, పొడియం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఎక్స్ లెంట్ పాఠశాల విద్యార్థుల వనవిహారయా

*జూలూరుపాడు ,ప్రభాతవార్త, నవంబర్, 16:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని సాయి ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులను శనివారం పాఠశాల చైర్మన్,హుస్సేన్, కరస్పాండెంట్ కె.పి ఉపాధ్యాయని ఉపాధ్యాయులు జూలూరుపాడు లోని మామిడి తోటలోకి వనవిహారయాత్రకు తీసుకొని వెళ్లి పిల్లలతో సరదాగా ఆటపాటలతో గడిపి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వనభోజనాలు ఏర్పాటు చేశారు, భోజనాల అనంతరం, విద్యార్థులందరూ ఆడుతూ పాడుతూ సరదాగా కేరింతలు కొడుతూ ఉల్లాసంగా గడిపారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలతో పాటు ఆడుతూ పాడుతూ పిల్లలను ఉత్సాహపరుస్తూ ఉల్లాసంగా గడిపారు. అనంతరం ఆటపాటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల



చైర్మన్ హుస్సేన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ హుస్సేన్ని, మరియు సిద్ధార్థ పాఠశాల మాజీ చైర్మన్ పూర్ణ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయి ఎక్స్ లెంట్ పాఠశాల చైర్మన్ హుస్సేన్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో పిల్లలను వన విహార యాత్రలకు తీసుకు వెళ్లడం వలన విద్యార్థులలో ఐక్యమత్యత, కలిసిమెలిసి ఉండే స్వభావం, సోదర సోదరీ భావాలు అలవాడతాయని అన్నారు. విద్యార్థులకు వన విహారయాత్రలు, వన భోజనాలు మధురమైన జ్ఞాపకాలను మిగులుస్తాయన్నారు. పాఠశాలల యాజమాన్యాలు పిక్నిక్ స్పాట్లను ఎంచుకొని విద్యార్థులను విహారయాత్రలకు తీసుకు వెళ్లడం ద్వారా వారికి మానసిక ఉల్లాసం తో పాటు, మంచి పద్ధతులు, స్నేహభావం,కలసి మెలిసి ఉండే స్వభావాలు అలవాడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు, పాఠశాల చైర్మన్ హుస్సేన్, కరస్పాం డెంట్ కె.పి, ఉపాధ్యాయనిలు, శారద,.బీ సరిత, ఏ సరిత, జె శివకుమారి, అనిత, నబీన, సాహితి, దుర్గ భవాని, సుజాత, హరిత, రజిత, జమున, అరుణ, సత్యవతి, కుమారి, పావని, ప్రశాంతి, భాను, పద్మావతి, నవ్య, ఉపాధ్యా యులు, రాంబాబు, రామ్ కుమార్, భద్రం, పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## దేశి శిక్షణా నూతన బ్యాచ్ ప్రారంభంన






*చుంచుపల్లి, నవంబర్ 16 - ప్రభాతవార్త:*
జిల్లాలోని చుంచుపల్లి మండలం రామవరంలో ఉన్న రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు ఆధ్వర్యంలో దేశీ శిక్షణ నూతన బ్యాచ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలనతో దేశి శిక్షణా బ్యాచ్ ప్రారంబించినారు.అనంతరం జిల్లావ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వం వ్యవసాయ విస్తరణ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం సకలములో అందించి పంటం యొక్క ఉత్పాదకత పెంచి తద్వారా రైతుల ఆర్థిక పరిస్థితిని పెంపొందించటం. శిక్షణ పొందు కాల పట్లలో ఇనె పుట్ డీలర్లు సమగ్ర వ్యవసాయం, అయిల్ పామ్, మునగ సాగు, కూరగాయల సాగు, పంటల మార్పిడి ద్వారా రైతులు పెట్టుబడి ఖర్చులు తగ్గించి, ఉత్పాదకతో పెంచి తద్వారా రైతుల ఆర్థిక స్థితిని మెరుగు పర్చడం మీ బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. కేవీకే కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణయమ్మ, ఫెసిలిటేటర్ డేవిడ్ జయపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ

*- జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాల్లో హాజరు కానున్న 13,478 మంది అభ్యర్థులు*
*- పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ*





*కొత్తగూడెం క్రైం, నవంబర్ 16 - ప్రభాతవార్త:*
ఈ నెల 17, 18 తారీఖులలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (గిబిశిలీది) ఆధ్వర్యంలో జరుగనున్న గ్రూప్3 కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు ఒక ప్రకటనలో తెలియజేశారు. కొత్తగూడెంలోని 26 పరీక్ష కేంద్రాలు, పాల్వంచలోని 13 పరీక్షా కేంద్రాలు మొత్తం 39 కేంద్రాల వద్ద సుమారుగా 350 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఈ నెల 17వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 గంటలకు పరీక్ష జరగనుంది.మరలా సోమవారం 18వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు పరీక్షా సమయాన్ని నిర్ణయించారు.జిల్లా వ్యాప్తంగా 13,478 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు.

- పరీక్ష రాయడానికి పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఉదయం 9.30 గంటలు లోపు,మధ్యాహ్నం అయితే 14.30 గంటల లోపు హాజరుకావాలి. తెలుపబడిన సమయాలకు పరీక్షా కేంద్రాల మెయిన్ గేట్లను మూసివేయడం జరుగుతుంది.

- అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి తీసుకుని రాకూడదు - అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు - మంటను ప్రేరేపించే వస్తువులను గాని,ఇంకు బాటిల్స్ మరియు అనుమతి లేని యే ఇతర వస్తువులను తమ వెంట తీసుకురాకూడదు. - మాల్ ప్రాక్టీస్ నకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి నియమ నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. - గ్రూప్3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి అపోహలకు,ఆందోళనకు గురికాకుండా పరీక్షకు హాజరుకావాలని కోరారు.

గ్రూప్ 3 పరీక్షా కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే అధికారులు మరియు సిబ్బందికి కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మరియు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ లు సమావేశం ఏర్పాటు చేసి బ్రీఫింగ్ చేయడం జరిగింది.

## కోర్టు ప్రాంగణంలో నూతన జనరేటర్ ప్రారంభం

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో నూతన జనరేటర్ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాజరైన న్యాయమూర్తులు బత్తుల రామారావు, ఏ. చుచరిత, బార్ అధ్యక్షుడు లక్కినేని, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ జు. పురుషోత్తం రావు, పోసాని రాధా కిష్ణ మూర్తి, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది మోహన్ దాస్, జె. కిరణ్,ఎన్ మల్లికార్జున్, రామిశెట్టి రమేష్, ఎస్.రామకృష్ణ, ప్రమీల, మీనా కుమారి,యదారమణ,లగడపాటి సురేష్,న్యాయశాఖసిబ్బందిపాల్గొన్నా రు.

## "లంబాడా జాతి ఏకం కావాలి" : బాలు నాయక్



*పాల్వంచ టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*
లంబాడి జాతి ఏకం కావాలని పాల్వంచ నవభారత్ గాంధీనగర్ కారిభారి (లంబాడి కమిటి) గౌరవ అధ్యక్షులు బాణోత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచ పట్టణం నవభారత్ గాంధీనగర్ మూడవ వార్డు కారిభారి ( లంబాడి కమిటిని) గాంధీనగర్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లంబాడి జాతి అభివృద్ధి కొరకు లంబాడిలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. నూతన కమిటి ఎన్నిక: గాంధీనగర్ నూతన కమిటి గౌరవ అధ్యక్షులు గా బాణోత్ బాలు నాయక్,గౌరవ సలహాదారులుగా మాళోత్ కోటి నాయక్ అధ్యక్షుడు గా బాణోత్ రాము నాయక్ ప్రధాన కార్యదర్శి గా వాంకుడోత్ లాలు నాయక్, ట్రెజర్ గా బాణోత్ వీరన్న,మంగీలాల్ వైస్ ప్రెసిడెంట్స్ గుగులోత్ రాంబాబు,బన్సీ, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ గా మాళోత్ వీరన్న,బాణోత్ సాగర్, జాయింట్ సెక్రటరీస్,గుగలోత్ లచ్చిరాం,దీప్ సింగ్ లను, ఇరవై రెండు మందిని కమిటి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు,వార్డు ప్రజలు పాలొన్నారు

## సర్వే విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన టీచర్ సస్పెండ్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ సర్వే విధుల పట్ల నింక్ష్యం వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని విద్యాశాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. కొత్తగూడెం మేదర్ బస్తీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫణి భాస్కర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండడం, సర్వేకి హాజరు కాకపోవడం, హాజరు కావడం లేదని ఉన్నతాధికారులకు కనీస సమాచారం ఇవ్వడం లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ దృష్టికి వెళ్లింది. దీంతో పాటు పాఠశాల విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా ఉంటూ, రికార్డుల సమర్పణలో అలసత్వం వహిస్తున్నాడని, పై అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్న మేదర్ బస్తీ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఫణి భాస్కర్ పై జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటేశ్వర చారి సస్పెన్షన్ వేటు వేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎస్టీ కాంట్రాక్టర్ల రిలే నిరాహార దీక్షలకు పలువురి మద్దతు



*పాల్వంచ టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*
కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లోని ఎస్టీ కాంట్రాక్టర్లకు యాష్ సేల్ టెండర్ను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారంతో 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభావిత ప్రాంతాల్లోని అర్హులైన ఎస్టీ కాంట్రాక్టర్లకు ఈ అవకాశం కల్పించాలని కోరారు. ఈ రిలే దీక్షలకు దాసరి నాగేశ్వరరావు, శీలం సమ్మయ్య గౌడ్, ప్రభాకర్ గౌడ్, భూక్యా చందు నాయక్, కాలె ప్రసాద్, మహేశ్వరం వేణు, ఆలు నాయక్, బానోత్ రాము నాయక్, మాజీ సర్పంచ్లు కొర్రా రాములు, భూక్యా రవీందర్లు పాల్గొన్నారు. ఈ దీక్షల్లో గ్రామస్తులు చందర్, కృష్ణ, లక్ష్మణన, పర్సా, బి.కృష్ణ, రవి, నెహ్రు, జవహర్లాల్, వీరు, గాందీలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కొత్వాలను ఆహ్వానించిన ఎమ్మెల్యే

*పాల్వంచ టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*
జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాలను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారెఆదినారాయణ ఆహ్వానం పలికారు. ఈ నెల 18 తేదీ నుండి 20 తేదీ వరకు అన్నపురెడ్డిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించే రాజ్యస్థరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన 2024-25 (జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కు) అశ్వారావుపేట పేట శాసన సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు ను హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. శనివారం పాత



పాల్వంచ లోని కొత్వాల స్వగృహనికి ఎం.ఎల్.ఏ జారె వచ్చి ఆహ్వా [illegible] అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులను చూస్తుంటే ముచ్చటేస్తుంది

**- ఈ సృజన జీవితాలను మలుపు తిప్పుతుంది**

**- నేటి సౌకర్యాలు భేష్: అధ్యాపకురాలు వనజ**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త:*

ఒకే వేదికపై ఇంతమంది చిన్నారుల సృజనాత్మకతను కల్లారా చూస్తుంటే ఎంతో ముచ్చటేస్తుందని. ఈ సృజనకు పదును పెడితే జీవితాలు ఉన్నత స్థాయికి చేరుతాయని రామచంద్ర పీజీ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు కే వనజ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు అయిన శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ, మా చిన్ననాటి రోజుల్లో చదువుకోటానికి సౌకర్యాలు అతి తక్కువగా ఉండేవని, పెరిగాయని చెప్పారు . విద్యార్థులంతా



అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని చక్కటి చదువులు కొనసాగించాలని చెప్పారు. బ్రతుకు గమనాన్ని మార్పు చేసే శక్తి కేవలం ఒక చదువుకు మాత్రమే ఉందని, పేదవాని పిల్లలు కూడా గొప్పవారిగా తయారు చేసే ఏకైక సాధనం చదువు ఒక్కటే అని చెప్పారు. ఇలాంటి గ్రంథాలయాల ద్వారా చదువుకునేందుకు అవకాశాలు దొరుకుతున్నాయని, తలదించి పుస్తకాన్ని చదివితే అదే పుస్తకం నిన్ను తల ఎత్తుకునేలా చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇలాంటి



కార్యక్రమాలకు వచ్చి చిన్నపిల్లలతో గడపటం తనకెంతో ఆనందాన్ని ఇస్తుందని, చాలాకాలం తర్వాత తన బాల్యం గుర్తుకు వచ్చి మనసు నిండుగా సంతోషం అనిపిస్తుందని అన్నారు. అనంతరం జూనియర్స్ సీనియర్స్ విభాగానికి దేశభక్తి గీతాల ఆలాపన, పర్యావరణ పరిరక్షణ, సెల్ఫోన్ లాభనష్టాలు అనే అంశంపై వకృత్వపు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల, గ్రంథ పాలకులు మధు బాబు, నాగన్న, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులకు అండగా ఉంటాం

**- తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్**

*పాల్వంచ, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని సోములగూడెం గ్రామంలో నివసిస్తున్నటువంటి పెద్దినేటి అనసూర్య అనే మహిళ గత ఆదివారం నాడు తనకు ఉన్నటువంటి అర ఎకరం పొలంలో వరికోత మిషన్ తో వరి కోపిస్తూ మిషన్ వెనక నిలబడి ఉండగా ఆ యొక్క మిషన్ డ్రైవరు వెనక చూసుకోకుండా రివర్స్ రావడంతో ఆమె పైనుండి వరి కోత మిషను వెళ్లడంతో ప్రమాదవశాత్తు మరణించినది. మరణించినటువంటి ఆమె మున్నూరు కాపు కుల సంఘ సభ్యురాలు, వారిది చాలా పేద కుటుంబం వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అన్న విషయం తెలంగాణ



మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘం కార్యవర్గం దృష్టికి రావడంతో వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, మరియు మున్నూరు కాపు నాయకులు చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని సత్తిబాబు,బాలినేని నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అండగా నిలబడాలని వారి వంతుగా కొన్ని డబ్బులు సమకూర్చి మున్నూరు కాపు దాతల సహకారంతో 69 వేల రూపాయలను సమకూర్చి ఈ రోజు పెద్దినేటి అనసూర్య కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. పాల్వంచ పట్టణ మండల ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి మున్నూరు కాపు కులంలో ఉన్నటువంటి పేదలను ఆదుకోవడంలో తమ తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని సత్తిబాబు, బాలినేని నాగేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వర రావు, మేడిశెట్టి సాంబశివరావు, గోవాడ రవి, గల్లా శోభన్ బాబు, ముళ్ళపాటి శ్రీకాంత్, జమ్ముల శివ, బాలినేని వీరయ్య, పూజల ప్రసాద్, మూలగుండ్ల ప్రేమ్ కుమార్, ఎలికే వెంకట్రావు, తదితరులు పాల్గొన్నార

# సేవల ఫలితంగానే సీపీఐకి ప్రజాదరణ

**- పాల్వంచలో సీపీఐకి తిరుగులేదు**

**- ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో వంద కుటుంబాలు సీపీఐలో చేరికలు**

*పాల్వంచ, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

ప్రజా క్షేత్రంలో ఉంటూ అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే సీపీఐ కి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ పరిధిలోని కరకవాగు(బంజారా కాలనీ)లో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభ జాగిరింది. సభ సందర్భంగా బంజారా కాలనీకి చెందిన వంద కుటుంబాలు బోడ బీమా నాయక్, బట్టు రాందాస్ నాయక్, శ్రీనివాస్, బానోతు దివ్య, బానోత్ స్వామి నేతృత్వంలో కూనంనేని సమక్షంలో చేరాయి. వీరికి పార్టీ కండివాకప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడాతూ గడిచిన పదకుండు నేలలగా నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిస్కారంకోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. ప్రజల మోలిక అవసరాలైన తాగునీరు, వైద్యం, రహదారుల



సౌకర్యం వంటివి సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నాన్నారు. పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరంకోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ఏఐటీయూసీ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వై వెంకట్రామయ్య, మన్నెం వెంకన్న, ్బై రెహమాన్, కరీం, జకరయ్య, సత్యనారయణ, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, మాజీ సర్పంచ్ భూక్యా విజయ్, మాజీ ఎంపీటీసీ ఉండ్రాతి రవి, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, కొంగర అప్పారావు, బాణోత్ రంజిత్, సాయిలు శ్రీను, శ్రీనివాసరావు, వెంకన్న, రేగు కృష్ణమూర్తి, రాము, కృష్ణ, ఆదినారాయణ, లాల్ పాషా, గురుమూర్తి, చంద్రశేఖర్, రాందాస్, కసీం, విజయ్ కుమార్, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## ఘనంగా మండలపూజా మహోత్సవాలు ప్రారంభం



*పాల్వంచ టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

తెలంగాణా రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తింపబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో మండలపూజా మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కేరళ తంత్రీ బ్రహ్మశ్రీ మాధవన్ నంబుత్రి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి హోమం, అభిషేకం, మండల పూజ ప్రారంభ ధ్వజారోహణం, పూలాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ వ్యాపారస్తులు చావా కిషోర్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ధ్వజారోహణం జరిపారు. ప్రత్యేక పూజల్లో దీదిలీళీ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేపట్టాలి

**-అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్**



*ములకలపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:*

రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో రైతుల నుండి ఇప్పటి వరకూ సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్ధం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను ఆయన పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్ఫలిన్‌లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, పర్యవేక్షణ చేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా కృషిచేయాలన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి త్రినాద్ బాబు, కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌కు అంతరాయం

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఫీడర్- 1 పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించేందుకు పట్టణంలో కోదాడ రోడ్డు పరిధిలో 8గం. నుంచి 11గం.ల వరకు విద్యుత్ సరఫరానిలిపి వేయడం జరుగుతుందని ఏఈ రాంప్రసాద్ శనివారం తెలిపారు. కోదాడ రోడ్డులోని దద్దనాలచెరువు, మల్లన్ననగర్, టీచర్స్ కాలనీ, కొత్త బస్టాండ్ ప్రాంతం, ఎన్‌జీవోస్ కాలనీతోపాటు, సాయి బాబా థియేటర్ రోడ్డు, సుందరయ్యనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని మెరుగైన విద్యుత్ సేవల కోసం జరుగుతున్న పనులకు వినియోగదారులు సిబ్బందితో సహకరించాలని కోరారు.

# ఆర్వోబీకి మెట్ల నిర్మాణం జరిగే నా...?-విద్యుత్ వెలుగులు ఎప్పుడు...?

## రైల్వేట్రాక్‌కి ఇరువైపులా వ్యాపార సముదాయాలు మెట్ల నిర్మాణం జరిగితే పనులన్నీ సులభమే.

*.బోనకల్, ప్రభాత వార్త:*

నాటి కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో, మరే కారణమో తెలియదు కానీ కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన బోనకల్ ఆర్వో బ్రిడ్జికి ప్రజా అవసరాల నిమిత్తం నిర్మించాల్సిన మెట్ల నిర్మాణాన్ని మరిచారు. నాడు బోనకల్ మండల కేంద్రంలో సుమారు రూ. 26 కోట్ల నిధుల వ్యయంతో నిర్మించి, 2013లో ప్రారంభించిన ఆర్వోబి కి మెట్ల నిర్మాణం మరవడం మండల ప్రజలకు శాపంగా మారింది. ఈ బ్రిడ్జి నిర్మించిన రైల్వే ట్రాక్ కి ఇరువైపులా వ్యాపార సముదాయాలు ఉన్నాయి. ఈ క్రమంలో మండల ప్రజలు ప్రమాదమని తెలిసినా తమ అవసరాల నిమిత్తం రోజులో ఎక్కువసార్లు రైల్వే ట్రాక్ దాటడం తప్పనిసరి అవుతుంది. ఇటువంటి సందర్భాలలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు



లేకపోలేదు. ఆర్ఓబికి ఇరువైపులా మెట్ల నిర్మాణం జరిగి ఉంటే రైల్వే ట్రాక్ దాటాల్సిన ప్రమాదకర పరిస్థితి ఉండదు. నాడు మెట్ల నిర్మాణంలో నిర్లక్ష్యం జరిగిందని, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెట్ల నిర్మాణాన్ని చేపట్టాలని మండలంలోని యువత ,స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఉన్నతాధికారులకు పలుసార్లు వినతి పత్రాలు అందజేసుకున్నా, ఆ ప్రయత్నాలు ఫలితాన్ని ఇవ్వలేదు. స్థానిక పోలీస్ స్టేషన్, డిసిసిబి బ్యాంక్ లతో పాటు విద్యుత్ కార్యాలయాలకు అవసరాల నిమిత్తం వెళ్లాలంటే ఆర్ వో బి పై నుండి సుమారు కిలోమీటర్ దూరం పైగా వెళ్లాలి. మెట్ల నిర్మాణం జరిగితే ఆ దూరం మరింత దగ్గరవుతుందనేది ప్రజల ఆలోచన వాస్తవం కూడా. రైల్వే ట్రాక్ ఇరువైపులా గ్రామం విస్తరించి ఉండటంతో అందరూ ఇదే రకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ సమస్యపై



దృష్టి సారించి పరిష్కార దిశగా ప్రయత్నాలు కొనసాగిస్తారని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్వోబి పై నేటికీ విద్యుత్ సౌకర్యం లేదాయే..!

నిత్యం వందల వాహనాలు ఈ ఆర్ వో బి పై నుండి రాకపోకలు సాగిస్తున్నాయి. అయినప్పటికీ ఆరో ఓ బి కి ఇప్పటివరకు విద్యుత్ సౌకర్యం లేకపోవడం శోచనీయం. భారీ వాహనాలు ప్రయాణిస్తున్న ఈ బ్రిడ్జిపై విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ ప్రమాదాలు నివారించే క్రమంలో ఆర్ ఓ బి కి విద్యుద్దీకరణ చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# కిన్నెరసానిలో పుట్టి ట్రయల్ రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్

*పాల్వంచ, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా కిన్నెరసాని ప్రాజెక్ట్ శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కిన్నెరసాని ప్రాజెక్ట్ కుడి కాలువలో పుట్టి ద్వారా పర్యాటకులను ఆకర్షించే విధంగా పుట్టిలో ప్రయాణించి కలెక్టర్ ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిలో ప్రయాణించడం ద్వారా పర్యాటకులకు మంచి అనుభూతి కలుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు వీక్షిస్తూ పర్యాటకులు ఈ పుట్టి ప్రయాణం చేయడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం మరియు కిన్నెరసాని అందాలను పర్యాటకులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా మత్స్యకారులు వీటిని నడిపించడం



ద్వారా వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని తెలిపారు. కిన్నెరసాని నీ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పర్యటనకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పుట్టి లో ప్రయాణించిన కలెక్టర్



అధికారులకు పర్యాటకులకు భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై తగు సూచనలు చేశారు. అతి త్వరలో లబ్ధిదారులను ఎంపిక చేసి విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు. ప్రాజెక్టు పార్కు నందు చేయవలసిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలోసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలి.

*ప్రభాతవార్త పినపాక నవంబర్ 16.*

మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో వెంటనే ప్రారంభించి, రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. సమావేశంలో అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో అవసరం మేరకు ప్రారంభించలేదన్నారు. వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, 15రోజుల నుంచి ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తున్నప్పటికీ తూకాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని ఆయన అన్నారు . ఎప్పుడు ప్రారంభిస్తారో సమయాన్ని అయినా ప్రకటించకపోవడం ధారుణమన్నారు. గత ఏడాదిలో అధికారులు ఆలస్యంగా కేంధ్రాలను ప్రారంభించడంతో వాతావరణం అనూకూలించక రైతులు చాలా వరకు పంట నష్టపోయారని, వెంటనే కోనుగోళ్లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతులు తామ పండించిన ఆరబెట్టుకొని తీసుకుని వస్తేనే తేమ శాతాన్ని ఆధారంగా చేసుకుని కొనుగోలు చేస్తామని ప్రకటించడం సరైన పద్ధతి కాదన్నారు. సన్న వడ్లకు మాత్రమే 500 రూపాయలు బోనస్ ప్రకటిస్తామని అంటే రైతులు పండించిన మిగిలిన ధాన్యం పరిస్థితి ఎలా అని ప్రభుత్వం ప్రకటించడం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోతున్నరన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న,సిపిఎం నాయకులు మడివి రమేష్,దుబ్బా గోవర్ధర్, నట్టి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం





*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగుల కౌన్సిలింగ్ పై సమీక్షా సమావేశం



*కొత్తగూడెం, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ సి ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు రామగుండం రీజియన్‌లో విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు నిర్వహించే కౌన్సిలింగ్ మరియు రోజువారీ విధులకు హాజరయ్యేందుకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై రామగుండం1, రామగుండం2, రామగుండం3, భూపాలపల్లి ఏరియాల పర్సనల్, ఐఈడి డిపార్ట్మెంట్ అధికారులతో శనివారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా రామగుండం1, రామగుండం2, రామగుండం3, భూపాలపల్లి ఏరియాల వారిగా 2024 సంవత్సరం లో విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు నిర్వహించే కౌన్సిలింగ్ మరియు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై సమీక్షించి విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి రోజువారిగా విధులకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు 75 మస్టర్లు కంటే తక్కువగా ఉండి ఉన్న విధులకు గైర్హాజరు అవుతున్న మొత్తం 771 మంది ఉద్యోగులను గుర్తించామని అందులో రామగుండం1 ఏరియా నుండి: 275, రామగుండం2 ఏరియా నుండి: 108, రామగుండం3 ఏరియా నుండి: 126, భూపాలపల్లి ఏరియా నుండి: 262 మంది ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(ఐఆర్ పిఎం) కవితా నాయుడు, ఏజిఎం(ఐఈడి) బొజ్జ రవి, ఏజిఎం(ఐఈ) సిహెచ్.వెంకయ్య, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, రామగుండం1, రామగుండం2, రామగుండం3, భూపాలపల్లి ఏరియాల పర్సనల్ మరియు ఐఈడి డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీకు ఎమ్మెల్యే సన్మానం

*దమ్మపేట రూరల్ ,నవంబర్16 ప్రభాతవార్త :*

ఏఆశ్వారావుపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ బాధ్యులను శనివారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. ఈ మేరకు దమ్మపేట మండలం గండుగులపల్లిలోగల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు తోకల హరీష్ , నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తిరుమలశెట్టి అప్పారావు, ఉపాధ్యక్షులు ఎండి



ముజాఫర్ ఖాన్, కార్యదర్శి వలిపాషా, కోశాధికారి శీమకుర్తి రవికిరణ్, సహాయ కార్యదర్శి కేసుపాక నర్సింహారావుతోపాటు, కమిటీ సభ్యులంతా వెళ్లి కలిశారు. దీంతో నూతన కమిటీ బాధ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని, అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు షేక్ మోలాలి, శీమకుర్తి శ్రీనివాస్, పాశం రామారావు, మడిపల్లి వెంకటేశ్వరరావు, మాసాబత్తుల రాము, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, వలపర్ల శివ, బండి సురేష్ , పల్లెల వెంకటేశ్వరావు, నయిమ్, కంభంపాటి భాస్కర్ ,తోపాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# దేవాలయాలపై పాలకుల నిర్లక్ష్యం

## ఎన్నికల్లో గెలిచారు.. పదవులు పొందారు..

## నేతల మధ్య సఖ్యత లేని వైనం

## ఆలయ కమిటీలకు మోక్షమెప్పుడు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

శాంత మూర్తి భద్రాద్రి శ్రీరామ చంద్రులు మోన దీక్ష చేస్తున్నారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి పాలకుల నిర్లక్ష్యాన్ని నిలదీస్తున్నారు. పాల్వంచ పెద్దమ్మతల్లి ఆగ్రహంతో ఊగిపోతోంది. పోలేపల్లి మరెమ్మ తల్లి నిర్లక్ష్యంపై నీలదీస్తోంది. పాలకులు అధికార పీఠాన్ని అధిరోహించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారే కానీ, తమకు మాత్రం పాలవర్గాల కమిటీలను ఏర్పాటు చేయడం లేదని భక్తుల మనోభావాలను దెబ్బతిస్తున్నారని దేవతలు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో 225 దేవాలయాలు ఉండగా, వాటిలో ప్రధానమైన దేవాలయాలు భద్రాద్రి రామలయంతో కలిపి 16 ఆలయాలు ఉన్నాయి. ఈ దేవాలయాలకు ఖమ్మం జిల్లాలో 4755.3 ఎకరాల భూమి ఖమ్మం జిల్లాలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 9636.02 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి ద్వారా ఏటా కౌలు ఆదాయం 1.75 కోట్ల ఆదాయం లభిస్తోంది. ఇంత ప్రసిద్ధిగాంచిన ఆలయాలను గత బిఆర్ఎస్,కాంగ్రెస్ పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజాం నిరంకుశ నవాబ్ ను ఎదిరించి తన ఇష్టదైవం ఐనా శ్రీరామ చంద్రుల ఆలయాన్ని నిర్మించి,నవాబ్ ఆగ్రహానికి గురయ్యి కటకటాల పాలైన కంచర్ల గోపన్న నిర్మించిన దక్షిణ భారత దేశం లోనే అయోధ్యగా పిలవబడే భద్రాద్రి ఆలయానికి నూతన సొబబులు అద్దిన దాఖలాలు లేవు కదా...! కనీసం పాలక మండలిని



సైతం నేటి ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. 12 ఏండ్లుగా రామాలయానికి పాలకవర్గం లేని పరిస్థితి నెలకొంది. సంప్రదాయ బద్ధంగా శ్రీరామ నవమి, ముక్కోటి, పట్టాభిషేకం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారే కానీ, అభివృద్ధిని పట్టించుకోవడం లేదు.వంద కోట్లు ఖర్చు చేసి అమెరికా నుంచి ప్రత్యేక ఆర్కిటెక్ తో విహండా వీక్షణం గావించి కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తానని, మాట తప్పనని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించి మాటలకు పరిమితమయ్యారు.ప్రజల్లో ఎన్నో ఆశలతో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం భద్రాచలాన్ని నిర్లక్ష్యం చేసింది. నేతల మధ్య సఖ్యత లేకపోవడంతో కనీసం పాలకవర్గాన్ని సైతం ఏర్పాటు చేయలేకపోయింది. భద్రాచలం నుంచి విడదీసి ఆంధ్రాలో కలిపిన 5 గ్రామ పంచాయతీ లను మళ్ళీ తీసుకొస్తామని వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ పాలకులు మాటలకు పరిమితం అయ్యారు.అలాగే జమాలపురం స్వాయంభు శ్రీ వెంకటేశ్వర స్వామికి ఉమ్మడి రాష్ట్రంలో లక్షలాది భక్తులు పూజలు అందుకుంటున్నారు. ఎర్రుపాలెం మండలం జమాలపురంలో స్వయంభూ రూపంలో వెలిసి దర్శమిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామిని సైతం పాలక మండలి వేయకపోవడం కడు విచారంగా భక్తులు భావిస్తున్నారు.అలాగే కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారులలో ఒక్కరైనా పాల్వంచ పెద్దమ్మతల్లి కి సైతం పాలక వర్గాలు నిర్లక్ష్యం చేశాయి.పెద్దమ్మతల్లి పాల్వంచ కేంద్రంలో వెలిసి,భక్తులకు కొంగు బంగారమై నిలిచింది.తెలంగాణ జిల్లాలతో పాటు చత్తీస్‌ఘడ్, ఒడిస్సా లనుంచి తండోపతండాలుగా భక్తులు వచ్చి అమ్మవారిని కోరిన కోర్కెలు తీర్చమని వేడుకుంటారు. ఇలాంటి ఇష్టదైవం అయిన పెద్దమ్మ తల్లి ఆలయానికి పాలక మండలి ఏర్పాటు చేయకపోవడం పట్ల భక్తులు ఆవేదన చెందుతున్నారు.ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి పంచాయతీ పరిధిలో మరెమ్మ తల్లిగా భక్తులు కొలిచే ఇష్ట దైవంగా పేరొందింది.ఈ దేవాలయాన్ని కూడా గత,ప్రస్తుత ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని భక్త జనం ఆరోపిస్తున్నారు.అలాగే జిల్లాలో ప్రధానంగా గార్ల ఒడ్డు వెంకటేశ్వర స్వామి,కుసుమంచిలోని శివాలయం, ఖమ్మంలోని స్థంభాద్రి గుట్టపై వెలిసిన నరసింహ స్వామి,కమాన్ బజార్ లోని వెంకటేశ్వర స్వామి గుడి,ఇందిరా నగర్ లోని సీతారామ స్వామి ఆలయం, కాల్వ ఒడ్డు సత్యనారాయణ సైతా వీరాంజనేయ స్వామి,కందుకూరు వెంకటేశ్వర స్వామి,నీలాద్రి శివాలయం,మధిర మృత్యుంజయ స్వామి,తీర్థాల సంఘమేశ్వర స్వామి,ఉసిరికాయల పల్లి లోని కోట మైసమ్మ తల్లి,అన్నపు రెడ్డిపల్లి లోని బాలాజీ స్వామి,కొత్తగూడెం లోని శ్రీ విగ్నేశ్వర స్వామి ల ఆలయ కమిటీల నియామకాన్ని త్వరలోనే పాలక వర్గాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్న ప్రభుత్వం అటు తర్వాత మర్చిపోయి... వీటితో పాటు జిల్లాలో మరికొన్ని దేవాలయాలు కమిటీలను ఏర్పాటుకు ఎదురు చూస్తున్నాయి. పాలక వర్గాల ఏర్పాటు వల్ల ఆయా దేవాలయాల అభివృద్ధి, ప్రభుత్వంలో తమకున్న పలుకుబడిని ఉపయోగించి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం,భక్తులకు సౌకర్యాలు కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. పాలక వర్గాలు ఏర్పాటు చేయక పోవడం తో జిల్లాలోని దేవాలయాల అభివృద్ధి కుంటుపడుతోందని భక్తులు ఆందోళన చెందుతున్నారు.

# గులాబీ నేతల్లో అంతర్మథనం

**అధ్యక్షుల మార్పుతో వచ్చిన విభేదాలు**

**కన్వీనర్ల నియామకంపై పెదవి విరుపు**

**వలస వచ్చిన నేతలకే అందలం..**

**రేగా నిర్ణయంపై వ్యతిరేఖ గళం**

**పార్టీ కార్యక్రమాలకు దూరంగా నేతలు**

**స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ మారే ఆలోచనలో కొందరు నాయకులు..**

**చర్ల : ప్రభాతవార్త**

గులాబీ గుసగుసలు మొదలౌయ్యాయి.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి నైరాశ్యం ఒకవైపు ఉండగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం అసెంబ్లీ సీటు గెలుచుకున్నామన్న ఆనందం నాయకుల్లో కార్యకర్తల్లోను ఎంతోకాలం నిలువలేదు. నియోజక వర్గంలో పార్టీకి కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటాడు అనుకున్న తెల్లం తెల్లవారే సరికి పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ లో చేరడంతో గులాబి శ్రేణులను విస్మయానికి గురిచేసింది. కార్యకర్తలకు అండగా ఉంటారనుకున్న నేతలు ఎవరికివారే యమునాతీరు అన్న రీతిలో వ్యవహరిస్తుండటంతో బుజాన జండా మోసి ప్రత్యర్థి పార్టీ ఎత్తులకు పై ఎత్తులు వేసి అన్నీ తామై వ్యవహరించిన క్రింది స్థాయి నేతలను కార్యకర్తలను పార్టీ గుర్తించకపోగా ఎన్నికల సమయంలో వలస వచ్చిన నేతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వలన పార్టీలో కొనసాగాలా కాంగ్రెస్ పార్టీలోకి వలస పోవాల లేక స్థబ్దతగా ఉండాలా అన్న అలోచనతో నేతల్లో అంతర్మథనంలో పడ్డారు.గోడదూకే అలోచనలో నేతలు ఆధికారం కోల్పోయమన్న భాద ఒకవైపు ఉండగా మొదటి నుండి పార్టీనే నమ్ముకొని పనిచేసినా అసలైన నాయకులకు పార్టీలో సుముచిత స్టానం అధిస్థానం కల్పించడం లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లో నెలకొంది.ఎన్నికలకు ఏడాది ఉండగా పార్టీ లో ఉన్న తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ లోకి వెళ్లి ఎన్నికలకు కొద్దిరోజులుగా ముందు అధిష్టానం పిలిచి అసెంబ్లీ సీటు కేటాయించడంతో టికెట్ మనకే వస్తుందని భావించిన కొందరు నాయకులు అధిష్టానం పై గుర్రుగా ఉండి పార్టీ కార్యక్రమాలకు దూరం అయ్యారు.ఆదశలో అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జీగా వచ్చిన తాతా మధు అలక బూనిన నాయకులను కేడర్ ను తన రాజకీయ చతురతతో అందరినీ ఒక్కతాటిపై తెచ్చి తెల్లం



గెలుపే లక్షంగా పనిచేసే విధంగా నాయకులకు కార్యకర్తలకు నూతన ఉత్సాహన్ని నింపి ముందుకు నడిపించారు..ఎన్నికల్లో మనపార్టీ నే గెలుస్తుందని అధికారంలోకి రాగానే మీ అందరికీ సుముచితమైన స్థానం కల్పిస్తామని నమ్మబలికారు.ఇతర పార్టీ నేతలకు సైతం ఆఫర్లు ప్రకటించి తమ వైపు తిప్పుకున్నారు. పొదెం గెలుపు నల్లేరు పై నడకే అని రాజకీయ విష్లేషకులు సర్వేలు ఘంటాపథంగా చెప్పినా వాటన్నిటినీ తల క్రిందులు చేసి తెల్లం గెలుపును సునాయాసం చేసారు. రాష్ట్రంలో అధికారం కోల్పోవడం వెనువెంటనే తెల్లం పార్టీ ఫిరాయించడంతో నియోజక వర్గ నేతలకు కార్యకర్తలకు ఆయన మొహం చాటేసారు..వీటన్నిటినీ దిగమింగి తాము నమ్ముకున్న గులాబి పార్టీ కోసం అయినా పార్టీలో కొనసాగుదామంటే ఇతర పార్టీల నుండి వలస వచ్చిన నేతలకే అగ్రతాంబూలం అందించడం నాయకులు జీర్ణించుకోలేక నియోజవ వర్గ వ్యాప్తంగా కొందరు నేతలు పార్టీ మారే అలోచనలో ఉన్నట్లు సమాచారం..పార్టీ మార్పుపై మీమాంస..ఆది నుండి నమ్ముకున్న పార్టీని కాదని అధికారంలో ఉన్న కాంగ్రేస్ పార్టీలోకి వెళ్లినా అక్కడ సుముచిత స్థానం ఉంటుందా అన్న మీమాంసలో కొందరు నేతలు ఉన్నారు.ఎన్నికల్లో తెల్లం గెలుపుకు కృషిచేసిన నాయకులను కార్యకర్తలను తెల్లం తరుచూ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానిస్తున్నా ఇప్పటికే తెల్లం వర్సెస్ పొదెం వర్గాలతో అంతర్గత కుమ్ములాట నడుస్తుంది.పార్టీ మారినా ఏం ప్రయోజనం ఉంటుందిలే అన్న భావన కలుగుతుంది.ఎన్నికల్లో తన గెలుపునకు కృషిచేసిన బిఆర్ఎస్ నేతలకు తెల్లం లోలోపల బరోసా ఇచ్చినట్లు తెలిసింది.పార్టీ మారిన మారకపొయిన పదవిలో ఉన్నంత కాలం మీకు అండగా ఉంటానని తెల్లం తెలిపినట్లు కొందరు బిఆర్ఎస్ నాయకులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు.అలాంటప్పుడు పార్టీ మార్పుతో ఒరిగేదేముంది స్థానిక సంస్థల ఎన్నకల నాటి పరిస్థితులను బట్టి అలోచిద్దాం అని కొందరి నేతల భావిస్తున్నారు.రేగా నిర్ణయం పై వ్యతిరేఖ గళం.. అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పినపాక మాజీ ఎంఎల్ ఏ రేగా కాంతారావు జిల్లా లో పార్టీని పెద్దగా పట్టించుకున్న దాఖలాలులేవు.అధికారం కోల్పోయి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ పై దృష్టిపెట్టినట్లు తెలుస్తుంది.మరీ ముఖ్యంగా తన దృష్టినంతా భద్రాచలం నియోజకవర్గం పై ఫోకస్ పెట్టారు.తెల్లం వెంకట్రావు పార్టీ ఫిరాయింపు పై స్పీకర్ కు ఫిర్యాదు చేయడం విషయం కాస్తా కోర్టు లో నుడుస్తుండటంతో ఏలాగైనా ఉప ఎన్నిక వస్తుందని ఊహగానాలు వినపించాయి.ఈ క్రమంలో భద్రాచలం బరిలో రేగా పోటీ చెయ్యాలనే ఆలోచనతో తరచు భద్రాచలం పర్యటన చేస్తున్నారు.మరోవైపు భద్రాచలం బిఆర్ఎస్ మండల అద్యక్షుడు పార్టీ మారటం మణుగూరు దుమ్ముగూడెం చర్ల మండలాల అద్యక్షుల పనితీరు పెద్దగా లేకపొవడం నూతన కన్వీనర్‌ల నియామకం ఇటీవల చేపట్టారు.అయితే చర్ల దుమ్ముగూడెం భద్రాచలం కన్వీనర్ల నియామకంలో ఎన్నికల వేళ పార్టీలోకి వలస వచ్చిన నేతలకు ప్రాధాన్యత ఇచ్చారని వారు సూచించిన వారికే కన్వీనర్ల పదవులు వరించాయని పార్టీ నే నమ్ముకొని ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న వారిని కాదని పార్టీ లో పెద్దగా ప్రాధాన్యత లేని వారికి కన్వినర్ పదవులు అప్పగించారని రేగా నిర్ణయం సొంత పార్టీలోని కొందరు సీనియర్ నాయకులు కార్యకర్తలు వ్యరేఖత వ్యక్తం చేస్తు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బిఆర్ఎస్ పార్టీలో వచ్చిన వర్గ విభేదాలను సద్దుమణిగించపోతే ఆపార్టీ కి తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉంది.

# ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దానాలు అమలు చేయాలి



## అమెరికాలో ట్రంప్ గెలుపు ఫాసిస్టు శక్తుల గెలుపు

### సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్

**ఖమ్మం నవంబర్ 16, ప్రభాత వార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా తాత్సారం చేయడం సరికాదని, ఎన్నికల్లో చేసిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్లైన్ ( ప్రజాపంథా) డిమాండ్ చేసింది. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. అమెరికాలో ట్రంప్ గెలుపు ఫాసిస్టు శక్తుల గెలుపుగా అభివర్ణించారు. గ్రేట్ అమెరికా పేరుతో, అమెరికా సేవ్ పేరుతో నినాదాలు ఇస్తున్న ట్రంప్ అమెరికా ప్రయోజనాల కోసం ఆర్థిక వర్ధమానవ దేశాల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నారు. యిప్పటికే ప్రపంచం ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో వున్నది. అమెరికా సంక్షోంభంలో వున్నదని, దాని నుంచి బయట పడటానికి వివిధ ప్రాంతాలలో ప్రాంతీయ యుద్ధాలను సృష్టిస్తున్నదని అన్నారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఖమ్మంలో నవంబర్ 14,15,16 తేదీలలో ఉన్నాయని, ఈ సమావేశంలో పలు రాజకీయ అంశాలను ప్రజా సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలను తీసుకున్నదన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్ల తదితర గ్రామాలపై పోలీసుల దాడులు ఆపాలని, అక్రమ అరెస్టులు , రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతులు తమ భూముల రక్షణ కోసం చేసిన పోరాటాన్ని సీపీఐ (ఎంఎల్) మాస్లైన్ బలపరుస్తున్నదన్నారు. ఈ సమావేశంలో కె.జి. రామచందర్, కె. రమ, కెచ్చెల రంగయ్య, గోళేనపల్లి వెంకటేశ్వరరావు, చిన్నచంద్రన్న, గుమ్మడి నర్సయ్య, వి. కృష్ణ వి. ప్రభాకర్, సదానందం, కె. సూర్యం, ఎం. కృష్ణ, అరుణ, కృష్ణారెడ్డి, గుర్రం అచ్చయ్య ఆవుల వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ , ఏఐపీకే ఎమ్మెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ. రాష్ట్ర ఉపాధ్య క్షులు గోకనపల్లి వెంకటేశ్వరరావు. రాష్ట్ర సహాయ కార్యదర్శి బండెల వెంకయ్య. రాష్ట్ర నాయకులు కంకణాల అర్జున్ రావు. తిమ్మిడి హనుమంతరావు. బీరెల్లి లాజర్. సలీం. ఆమర్లపూడి రాము. నూప భాస్కర్. నాయిని రాజు. సాయన్న. జి. కిషన్. కే గంగాధర్. పి. రాజేశ్వర్. ముంజంపల్లి వీరన్న. పేర్ల నాగన్న. తదితరులు పాల్గొన్నారు.

# 23న దివ్యాంగుల ఆటల పోటీలు

### జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి

**ఖమ్మం, నవంబర్ 16, ప్రభాత వార్త**

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు నవంబర్ 23న దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు పాల్గొనాలని జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంధులకు పరుగు పందెం, షాట్ పుట్, చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం, షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బధిరులకు పరుగు పందెం, షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 10 నుంచి 17 సంవత్సరాలలోపు వయస్సు గల వారికి జూనియర్ కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాల వయస్సు గల వారికి సీనియర్ క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు నవంబర్ 23న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంకు సదరం సర్టిఫికేట్ తో సహా చేరుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలీస్ పాసింగ్ అవుట్ పరేడ్‌కు సన్నహాలు

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 16 ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలోని సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఈనెల 21 తేదీన పోలీస్ పాసింగ్ అవుట్ పెరేడ్ సన్నహాలు చేస్తున్నామని ప్రిన్సిపల్ ఏ నరేష్ కుమార్ తెలిపారు 20 24 సివిల్ ఏ ఆర్ పోలీస్ విభాగాలకు 263 మందికి ఇక్కడ శిక్షణ పొందారు 9 నెలల శిక్షణ అనంతరం వారందరికీ పోలీస్ పాసింగ్ అవుట్ పరేడ్ జరుగు తోందని తెలిపారు

# నేడు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా బహిరంగ విచారణ

### జిల్లా బి.సి. అభివృద్ధి అధికారిణి జ్యోతి

**ఖమ్మం, నవంబర్ 16, ప్రభాతవార్త**

నవంబర్ 17న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషాపై బిసి కమీషన్ డెడికేషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు, సెక్రటరీ బి. సైదులుల ఆధ్వర్యంలో బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు, ఆసక్తి కలిగిన బీసీ కుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజలు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 1130 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కులాల స్థితిగతులపై డెడికేటెడ్ కమిషన్ కు వ్యక్తులు, నమోదిత, నమోదు కాని అసోసియేషన్లు వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెటీరియల్ సాక్ష్యాలను సంబంధిత విషయాలను పేర్కొంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన, అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు కమీషన్ ముందు హాజరై తెలియజేయాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 16, ప్రభాతవార్త**

శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 52వ ఆరాధన మహోత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. ఆరాధన మహోత్సవాల సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యర్రం బాలనగర్ తిలక్ పాల్గొని అన్న ప్రసాద వితరణను లాంఛనంగా ప్రారంభించారు. పటిష్టమైన కుటుంబ వ్యవస్థ, ప్రాచీన నాగరికత, సుదీర్ఘ చరిత్ర కలిగిన అనేక అంశాలను బ్రహ్మంగారు చెప్పినవి జరిగినట్లు భక్తుల విశ్వాసం అని ఆయన తెలిపారు. బ్రహ్మంగారు తెలుగు నాట జన్మించడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. బ్రహ్మంగారి కాలజ్ఞాన తాళ్లపత్ర గ్రంధాలు నేటికీ భద్రపరిచి ఉండటం విశేషమని తెలిపారు. గోవింద వాక్యాలుగా పేరుందిన 320 పద్య రూపంలో ఉన్నట్లు భక్తుల ద్వారా తెలుస్తోందని తెలిపారు . శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 52వ ఆరాధన మహోత్సవములో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి యర్రం బాలగంగాధర్ తిలక్, వేగలం శ్రీనివాసరావు, బాణాల లక్ష్మణ్, కొంకిమళ్ళ వేణు, గడ్డం శ్రీనివాసరావు, విజయగిరి సదానంద చారి, జాన పాముల చలపతిరావు, బూరెల లక్ష్మీనారాయణ, గొన్న బత్తుల వెంకటేశ్వరరావు, గౌరోజు వసంత బాబు, కొమ్మోజు శ్రీనివాసరావు, కుప్పిలి వెంకటాచారి, పెదగాడ అవినాష్, నామగిరి సంతోష్, కడియం నాగకృష్ణ, బంగారు వినయ్ కుమార్, బులియన్ మర్చంట్స్ సభ్యులు, స్వర్ణకార సంఘ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారని స్తంభాద్రి ఖమ్మం నగర్ స్వర్ణకార సంఘం ఖమ్మం అధ్యక్షులు కడలి పరబ్రహ్మం, ప్రధాన కార్యదర్శి చిట్టో జుచిదంబరాచారి, కోశాధికారి ఉప్పరాపల్లి దుర్గాప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు .




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



# శ్రీ చైతన్య స్కూల్‌లో ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 16, ప్రభాతవార్త**

శ్రీచైతన్య స్కూల్ మామిల్లగూడెం బ్రాంచ్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా సేఫ్ ఇండియా ప్రోగ్రాం ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఎస్సై సాగర్ పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ర్యాలీ నిర్వహించి ప్రజలకు ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా, సీటుబెల్ట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి పిల్లలతో పుష్పగుచ్చాలని అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం చేతన్ మధుర్ ,కోఆర్డినేటర్ కృష్ణారావు , ప్రిన్సిపల్ నీరజ , డీన్ సైదుబాబు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికల్లో జనసేన అన్ని స్థానాల్లో పోటీ

### జనసేన మండల అధ్యక్షుడు కన్న

**రఘునాధపాలెం నవంబర్ 16 ప్రభాతవార్త**



స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణలోని త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలు జనసేన పార్టీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. రఘునాధపాలెం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు సచ్చు స్రవంత్ కన్నా, ఆధ్వర్యంలో శనివారం జనసేన మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు మాట్లాడుతూ కన్నా... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రఘునాథపాలెం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని. జన సైనికులు, వీరా మహిళలు, జన సైనికులు సిద్ధంగా ఉండాలని, జనసేన పార్టీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు అన్ని గ్రామాలలో పోటీ చేస్తుం దని, ఈ నేపథ్యంలో గ్రామాలలోని సర్పంచ్ ఎన్నికలకు క్షేత్రస్థాయిలోని సీట్లన్నీ గెలవాలని లక్ష్యం పెట్టుకున్నది. ఇందుకోసం సమర్థవంతమైన వ్యక్తులను ఎంపిక చేసి గెలిపించాలని భావిస్తున్నది. దీనిలో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికలకు కోసం పార్టీ సర్వే నిర్వహించనున్నది. గ్రామాలు మండలాలు వారిగా జన సైనికులతో సమావేశం నిర్వహించబడుతుందని స్రవంత్ ఖన్నా తెలిపారు.

# 24న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

### విద్యార్థులు హాల్ టికెట్ లను వెబ్సైట్ లో డౌన్లోడ్ చేసుకోవాలి : జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మ

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 16, ప్రభాతవార్త :**

202425 విద్యా సంవత్సరానికి గాను జరుగనున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష నవంబర్ 24న ఉదయం 930 నుండి మధ్యాహ్నం 1230 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ పరీక్షా హాల్ టికెట్ లను వెబ్సైట్ https://bse.telangana.gov. నుండి డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యా శాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# నిరుపేదల కళ్లల్లో వెలుగులు

**- చిరునవ్వుతో వైద్యసేవలు అందజేయాలి**

**- స్వచ్ఛందసంస్థల సేవలు అభినందనీయం**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్16 :*

పినపాక ఏజెన్సీల్లో ఎన్నో స్వచ్ఛంద సంస్థలు నిరుపేదల కళ్లల్లో వెలుగులు నింపుతున్నాయని, స్వంత ఖర్చులతో నిరుపేదలకు కంటి ఆపరేషన్లు చేయడం అభినందనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నందు మారుతీ నర్సింగ్ కాలేజీ భద్రాచలం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం వారి సహకారంతో పుష్పగిరి కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన




ఉచిత కంటి వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడారు. నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం పట్ల స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో కంటి వైద్యసేవలు అందిస్తున్న నేత్ర వైద్యులు గంజికుంట్ల సంజీవరావుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం వైద్యం, విద్యకు పెద్దఎత్తున నిధులు వెచ్చించి ఖర్చుపెడుతుందన్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందుతున్నాయన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులపట్ల వైద్యులు, వైద్యసిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని, చిరునవ్వుతో వైద్యసేవలు అందజేయాలన్నారు. ఆస్పత్రిలో సదుపాయాల మెరుగుకోసం రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు తీసుకువస్తానన్నారు. ఆళ్లపల్లి, గుండాల మండలాల్లోని ప్రజలకు కంటి ఆపరేషన్లు చేయించేలా స్వచ్ఛందసేవా సంస్థల నిర్వాహకులు చొరవ చూపాలన్నారు. అన్నివర్గాల ప్రజల ప్రేమాభిమానాలు పొందేలా పనిచేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆయన కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, డాక్టర్ గౌరీప్రసాద్, డాక్టర్ నరేష్, నేత్రవైద్యులు జి.సంజీవరావు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ నాయకులు శివసైదులు, కూచిపూడి బాబు, గాండ్ల సురేష్, ఆనంద్, బల్లెం సురేష్, రహీంపాష, పాతూరి వెంకన్న, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్ బస్సుల డ్రైవర్లకు, క్లీనర్లకు చట్టబద్ధ హక్కులు అమలుచేయాలి

**- మణుగూరు ఎంఈవోకు సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్16 :*



మణుగూరు మండలంలోని ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్లకు, క్లీనర్లకు చట్టబద్ధమైన హక్కులు అమలుచేయాలని కోరుతూ శనివారం సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏజెన్సీలో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న బస్సు డ్రైవర్లు, క్లీనర్లకు చట్టబద్ధమైన హక్కులు అమలుకావడం లేదని, పీఎఫ్ సౌకర్యం కూడా కల్పించడం లేదని, కార్మికచట్టాల ప్రకారం డ్రైవర్లు, క్లీనర్లకు ఇవ్వాల్సిన సేలవులు కూడా ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు ఇవ్వడం లేదని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు, కార్మికశాఖ అధికారి బి.నాగరాజుకు కూడా వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

## సింగరేణి మహిళా ఉద్యోగులకు సముచితస్థానం

**- మణుగూరు ఏరియా మహిళా ఉద్యోగుల కౌన్సిలింగ్‌లో జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్16 :*

సింగరేణి సంస్థ యాజమాన్యం మహిళలకు, యువతులకు వారి అర్హతలకు తగిన ఉద్యోగ నియామకాలు చేస్తూ సముచితస్థాని కల్పించడం జరుగుతుందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫిరెన్స్‌హాలు నందు ఏరియాలోని గనులు, డిపార్టుమెంట్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా బదిలీవర్కర్లు, జనరల్‌మజ్దూర్‌లకు నిర్వహించిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏరియాలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులలో అవకాశాలు పొందేందుకు మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, 68మందికి గాను 58మంది హాజరయ్యారన్నారు. ఏరియాలో వివిధ గనులు, డిపార్ట్‌మెంట్ల నందు ఖాళీలను గుర్తించి ఆయాస్థానాల్లో మహిళా ఉద్యోగులకు ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. మణుగూరు ఏరియాలో వివిధ విభాగాల్లో కన్వేయర్, పంపు, వాల్ ఆపరేటర్లు, చార్జర్‌సేఫ్టీ, ల్యాంప్‌రూం ఫిట్టర్, కుక్, కుక్ హెల్పర్, వెండర్, ఆఫీస్ అటెండెంట్, స్వీపర్, సర్వేమజ్దూర్, స్టోర్స్ ఇష్యూ మజ్దూర్, సాంప్లింగ్ మజ్దూర్, ఈపీ గ్రీసర్ హెల్పర్, జనరల్‌మజ్దూర్, ఎక్స్‌ప్లోసివ్ క్యారియర్ ఖాళీలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు తమకు ఇష్టమైన స్థానాల్లో పనిచేసేందుకు వెంటనే తమ ఆమోదాన్ని తెలియజేయడం జరిగిందని, మిగతావారికి ఆప్షన్లు ఇవ్వమని కమిటీ సభ్యులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శేషగిరిరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**- మణుగూరు ఏరియా గనులు, డిపార్ట్‌మెంట్ల అధికారులకు ఏఐటీయూసీ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్16 :*



సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ), గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ.. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల పెరక్స్‌పై ఇన్‌కంటాక్స్‌ను కంపెనీ చెల్లించాలని అన్నారు. మణుగూరు ఏరియాలో సింగరేణి ఆస్పత్రి నందు గైనకాలజిస్టును నియమించాలని, ఏరియాలో ఏగ్రేడ్ ఎక్విప్మెంట్‌పై పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లకు డీ టూ సీ, సీ టూ బీ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. చేంజ్‌ఆఫ్ క్వార్టర్ల విధివిధానాలపై ఏరియా గుర్తింపు సంఘంతో సమావేశం ఏర్పాటుచేయాలన్నారు. ఏరియాలో కొత్తగా 250 క్వార్టర్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పీవీకాలనీలో అంతర్గతరోడ్లు వెంటనే నిర్మించాలని, స్ట్రీట్ లైటింగ్ మెరుగుపరచాలని అన్నారు. అన్ని సమస్యలు, డిమాండ్లపై మైన్స్, డిపార్ట్‌మెంట్ అధికారులకు మెమోరాండాలు అందజేసినట్లు, సమస్య పరిష్కారం చేయని ఎడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బ్రాంచి అసిస్టెంట్ సెక్రెటరీ మేకల ఈశ్వర్, జాయింట్ సెక్రెటరీ జి.పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ గోలి గంగాధర్‌రావు, నంబూరి శ్రీనివాసరావు, ఎస్.కుమారస్వామి, సాయిప్రకాష్‌చారి, పాపారావు, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, నాగభూషణం, ఈసం శ్రీను, విజయ్‌కుమార్, సుధాకర్, వీఆర్‌ఎం.రెడ్డి, రమేష్, అక్బర్‌అలీ, వలీ, జానకీప్రసాద్, త్రినాద్, రమేష్, సురేష్, పరమేష్, కోటేశ్వరరావు, బిచ్చు, బైరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రాంగణంలో గార్డెన్ ఏర్పాటు

*అశ్వాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త.*

మండల పరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో పాఠశాల ప్రాంగణంలో గార్డెన్ ఏర్పాటు చేశారు. గార్డెన్ లో గులాబీ, మందార, చామంతి పూల మొక్కలతో పాటు, ఔషధ మొక్కలు తిప్పతీగ, రణపాల, కలబంద, తులసి, పైనాపిల్ మొక్కలు నాటారు. పాఠశాల ముందు భాగంలో నీ ప్రహరీ వెంట 20 కొబ్బరి మొక్కలు నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపి వరప్రసాద్ సూచనల మేరకు, ఉపాధ్యాయులు డాక్టర్ వీరభద్రం, కృష్ణమూర్తిల ఆర్థిక సహాయంతో గార్డెన్ ఏర్పాటు చేశారు. గార్డెన్ ను సందర్శించిన పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గొడుగు వెంకన్న, ఎస్ఎంసి కో ఆప్షన్ సభ్యులు కమటం వెంకన్న సంతోషం వ్యక్తం చేశారు.

## మున్సిపాలిటీ వర్కర్లకు ఏరియర్స్ ఇవ్వాలి

**- సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్16 :*



మణుగూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు 32నెలల ఏరియర్స్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కార్మికులతో మాట్లాడారు. మున్సిపాలిటీలో కమిషనర్లు మారుతున్నారే తప్ప కార్మికులకు ఇవ్వాల్సిన 32 నెలల ఏరియర్స్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కార్మికుల ఆర్థిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని పెండింగ్ ఏరియర్స్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడిశాల రాములు, సీఐటీయూ నాయకులు పల్లపు నాగేశ్వరరావు, రమ, నర్సింహారావు, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పై ధాన్యం అరబెట్టకుండా రైతులు సహకరించాలి

**సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్**

*ప్రభాతవార్త పినపాక,నవంబర్ 16.*



మండల వ్యాప్తంగా ధాన్యం పండించిన రైతులు రోడ్ల పై ధాన్యం ఆరబోసి రోడ్డు ప్రమాదలకు కారణం కాకూడదని రైతులు ధాన్యాన్ని పొలాల్లోని ఆరబోసుకొని ప్రమాదాలు జరగకుండా సహకరించాలని ఇ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సూచించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో శనివారం పెట్రోలింగ్ చేసిన ఆయన రహదారిపై ధాన్యం ఆరబోసిన కుప్పలను పరిశీలించి రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల కలిగే ప్రమాదాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.రైతులు ఎవరైనా రోడ్డుపై ధాన్యం అరోబోయారదని హెచ్చరించారు. ఇప్పటికే ధాన్యం ఆరబోసు రైతులు వెంటనే రోడ్లపై నుంచి ధాన్యం కుప్పలు తీసివేయాలని తెలిపారు. వాహన దారులు ధాన్యం రాశులను చూడకుండా వాహనం నడిపే సందర్భంలో ప్రమాదలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నా యన్నారు. ముఖ్యంగా రాత్రీ వేలల్లో వాహన దారులు ధాన్యం కుప్పలను గ్రహించలేరు కాబట్టి రైతులేవ్వరు రోడ్ల పై ధాన్యాన్ని అరోబోయవద్దని కోరారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు వారికీ ప్రాణ నష్టం జరిగితే వారి కుటుంబాలు కుటుంబ పెద్దలను కోల్పోయే అవకాశం వుందని తెలిపారు. ప్రజలు,రైతులు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## హరిహర క్షేత్రంలో నివారణ గణపతి హోమం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణం జేకే కార్మికవాడలోగల ప్రసిద్ధ శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం నివారణ గణపతి హోమం, ద్వజారోహణ పూజా కార్యక్రమాలను ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ పూజా కార్యమ్రకాలను దేవాలయ పూజారులు ప్రదీప్ శర్మ, రాఘవాచారి వైభవోపేతంగా చేశారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. 41 రోజులపాటు నిర్వహించే ఈ పూజాకార్యక్రమాల్లో అయ్యప్ప మాలధారులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ ఛైర్మెన్ గందె సదానందం కోరారు. ఈ పూజా కార్యక్రమంలో కోటి గరుస్వామి, ఆలయ డైరెక్టర్లు కండె రమేశ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జిఎంకు సమస్యల వినతిపత్రం అందించిన గుర్తింపు సంఘం నేతలు



కొత్తగూడెం, నవంబర్ 16 - ప్రభాతవార్త:

సింగరేణి ఆస్పత్రి, కార్మికవాదాలకు సంబందించిన పలు సమయాలతో కూడిన వినతిపత్రాన్ని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రతినిధి బృందం శనివారం ఏరియా జనరల్ మేనేజర్ సేలం రాజుకు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్రకమిటీ కార్యదర్శి వంగ వెంకట్, కొత్తగూడెం ఏరియా కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులు, కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మెమొరాండం రూపంలో జిఎంకు అందించామని తెలిపారు. ప్రధానంగా రుద్రంపూర్ సింగరేణి ఆస్పత్రిలో వారానికి కనీసం మూడు రోజులు మహిళా నర్సుకు విధులు కేటాయించాలని, రెండో షిఫ్టు, మూడు షిఫ్టులో వార్డుబాయిని నియమించి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరామన్నారు. రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండులో, అదేవిధంగా రామవరం సాధన గ్రౌండులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతోపాటు రామవరం కమ్యూనిటీ హాల్లో ఏసీ సౌకర్యం కల్పించాలని కోరామన్నారు. రామవరం చమన్లో పిల్లలకు ఆటవస్తువులు సమకూర్చాలని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలనీ కోరామని, తమ విజ్ఞప్తులపై జీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. వినతిపత్రం అందించినవారిలో యూనియన్ నాయకులు జె గట్టయ్య, హుమాయూన్, మల్లయ్య, సౌజన్య, కమల్ తదితరులు వున్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

రుద్రంపూర్, నవంబర్ 16 - ప్రభాతవార్త:

జీకే ఓసి నందు సీనియర్ పి ఓ గా పని చేస్తూ బదిలీపై కార్పొరేట్ వెళ్లినటువంటి శ్రావణ్ కుమార్ ను కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ క్రీడాకారులు సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి రజాక్ కొత్తగూడెం ఐ ఎన్ టి యుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూఅవగాహన ఉన్న అధికారులు, వెళ్లడం చాలా బాధగా ఉన్నా, కార్పొరేట్ కి వెళ్తున్నారు గాన ఇక్కడ ఏరియా ఉద్యోగులకు గతంలో కన్నా ఎక్కువ ఉపయోగపడే విధంగా ఉండాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు స్పోర్ట్స్ సూపర్వైజర్ ఫస్ట్ నైట్, సెక్రటరీ సాగర్, సిహెచ్ కుమార్ స్వామి,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రాంబాబు, స్పోర్ట్స్ జనరల్ క్యాప్టెన్ నాగమోహన్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, వెంకటేశ్వర్లు, అశోక్ ,ఉమర్,అబ్రహం, అతర్, ప్రసాద్, రహిమాన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ అనుబంధ అసంఘటిత రంగ ఇల్లెందు ఇంఛార్జీగా గోచికొండ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఐఎన్‌టీయూసీ అనుబంధ సంగరేణి కోల్ మైన్స కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇల్లెందు ఇంచార్జీగా గోచికొండ సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ఈ నెల 14న గోదావరిఖనిలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్‌ప్రసాద్ గోచికొండ సత్యనారాయణను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్లు గోచికొండ సత్యనారాయణ శనివారం పేర్కొన్నారు. ఔట్‌సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధనకై అక్టోబర్‌లో యూనియన్‌ను స్థాపించినట్లు తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులందరిని ఐక్యం చేసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇల్లెందు ఏరియాలో సంఘాన్ని బలోపేతం చేసి కార్మికుల పక్షాన సమస్యల పరిష్కారానికి ప్రణాళికలను రూపొందించి ముందుకు వెళ్తామన్నారు. ఐఎన్‌టీయూసీ అధినాయకత్వం జనక్ ప్రసాద్, ధర్మపురి ఎంతో నమ్మకంతో తనకు ఇచ్చిన పదవికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు పదవి ఇచ్చిన జనర్ ప్రసాద్, ధర్మపురి ఇతర నాయకులకు కృతజ్ఞతలను తెలియజేశారు.

## జీఎం కార్యాలయంలో క్యాంటీన్ ప్రారంభం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు ఏరియా వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన జీఎం ఆఫీస్ క్యాంటీన్‌ను ఏరియా జీఎం జాన్ ఆనంద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సంస్థ పురోభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఉద్యోగుల సంక్షేమంలో బాగంగా క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యాంటీన్‌లో ఉద్యోగులకు నాణ్యమైన, రుచికరమైన అల్పాహారాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. జీఎం కార్యాలయం, ఏరియా స్టోర్, ఏరియా వర్క్‌షాప్, సీహెచ్‌పీ సిబ్బంది ఈ క్యాంటీన్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్యాంటీన్‌ను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, డీజీయం సివిల్ రవికుమార్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, ఏజీఎం గిరిధర్‌రావు, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, డీజీఎం సర్వే బాలాజీ నాయుడు, అధికారులు ధనుంజయ్‌రెడ్డి, మధుబాబు, క్రిష్టఫర్, దిలీప్, మహేశ్, నాగేశ్వర్‌రావు, గుర్తింపు సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైద్యసేవలో ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు: జీఎం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియా వైద్యశాలకు వైద్యం నిమిత్తం వచ్చే కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. శనివారం ఏరియా వైద్యశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో వైద్యం కోసం వచ్చిన వారిని అందుతున్న వైద్యం, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే వారితో సిబ్బంది ఆప్యాయంగా మాట్లాడాలని మెరుగైన వైద్యసేవలను అందించాలని అన్నారు. ఈ సందర్భంగా జీఎం సైతం వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, డిప్యూటీ మేనేజర్ మహేశ్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెకంటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇంట్లో సమగ్ర సర్వే



టేకులపల్లి, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇంట్లో శనివారం సమగ్ర సేర్వేను మండల అధికారులు నిర్వహించారు. ఈ మేరకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇంట్లో సర్వేకు టేకులపల్లి తహసిల్దార్ నాగభావనితో పాటు సర్వే అధికారులను ఎమ్మెల్యే సహకరించి వివరాలను వెల్లడించారు.

## కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



టేకులపల్లి, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేధికలో ఇల్లందు ఎమ్మెల్యే కోర కనకకయ్య చెక్కులను శనివారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని పథకాలను తప్పక అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగభావని, ఎంపీడీవో రవీంధర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవానాయక్, మండల నాయకులు ఈది గణేష్, మోకాళ్ల పోషాలు, సర్ధార్, గడ్డం మధురెడ్డి, బానోత్ రవి, ఇస్లావత్ రెడ్యానాయక్, సామినేని సాయి, రేఖ, శివాజీ, శివ, అశోక్, పాల్గొన్నారు.

## రూ.30వేల విలువైన గుట్కా పట్టివేత

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందులోని కొత్తబస్టాండ్ సమీపంలోని శ్రీ లక్ష్మిగణపతి కిరాణా షాపులో గుట్కా, అంబర్, పాన్‌బార్, హాయ్, ఆర్‌ఆర్, టోబాకో, విప్‌టొబాకో తదితర ప్రభుత్వం నిషేధించిన వాటిని విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో శనివారం తణిఖీ చేసి పట్టుకున్నట్లు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ నిషేదిత గుట్కాను విక్రయిస్తున్న ఒకరిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. పట్టుకున్న గుట్కా విలువ రూ.30వేలకు వరకు ఉంటుందని అన్నారు. గుట్కా వ్యాపారంపై ఎప్పటికప్పుడు విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు చేస్తూనే ఉన్నామని ఇప్పటికైనా గుట్కా విక్రయాలను నిలిపివేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్, సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని అధోగతి పాలుచేస్తున్న కాంగ్రెస్

**II నెలలు కావస్తున్నా చేసింది శూన్యం**

**సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్**

*దమ్మపేట, నవంబర్ 16 ప్రభాతవార్త:*

ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను గాలికొదిలేసి ఇష్టారాజ్యంగా చేస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పార్కెలగండిలోని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పొలంలో బిఆర్ఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. మెచ్చా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రేగా మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ 11 నెలలు కావస్తున్న ప్రజలకు చేసింది శూన్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఒక ఆక్సిజన్, సంజీవిని వలే మారిందని ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇక్కడ నుండే మూటలు పోతున్నాయని ఆరోపించారు.





కొట్లాడి తెచ్చుకున్న మన రాష్ట్రాన్ని ఈ కాంగ్రెస్ పార్టీ నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇప్పటికే ఈప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతున్నారని అన్నారు. కెసిఆర్ సారధ్యంలో అబివృద్దే ధ్యేయంగా ఎన్నో బృహత్కర కార్యక్రమాలు చేపట్టి అందరిని కలుపుకొని పోవడం జరిగిందని అన్నారు. కాని ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఒరిగిందేమి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. రాబోయే కాలంలో మరలా కాబోయే ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలమని ఒకరిద్దరు బయటకు వెళ్ళిన వెనక్కి తగ్గే పనేలేదన్నారు. మన హయాంలో సిసి రోడ్లు, ఆర్అండ్‌బి రోడ్లు, కోర్టు, ట్రెజరీ, వంతెనలు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. అధికార పార్టీ వారు కొంతమంది బిఆర్ఎస్ కార్యకర్తలను బెదిరిస్తున్నారని ఆ పద్దతి మార్చుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో వడ్డీతో సహా చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్త సమిష్టిగా నిలబడి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దారా మల్లిఖార్జునరావు, దొడ్డా రమేష్, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## సిపిఎం మండల కార్యదర్శిగా మోరంపూడి శ్రీనివాసరావు

*దమ్మపేట, నవంబర్ 16 ప్రభాతవార్త:*



సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా మోరంపూడి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో జరిగిన 9వ మండల మహాసభలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కొక్కెరపాటి పుల్లయ్య, పిట్టల అర్జున్, మోరంపూడి పాండురంగారావు తదితర అతిధుల సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. మోరంపూడి శ్రీనివాసరావు కార్యదర్శిగా ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా పిలి నాయుడు, మోరంపూడి కేశవరావు, రావుల శోభన్‌బాబు, పెనుబల్లి నానారావు, కొప్పుల శ్రీనివాసరావు, భోగ్యం నర్సింహారావు, కొలికపోగు శ్రీనివాసావు తదితరులు ఎన్నికయ్యారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



*తల్లాడ, నవంబర్ 16, ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య పరిశీలించారు. అంజనాపురం, తెలగారం గ్రామాల్లో కొనుగోలు చేసిన కేంద్రాలను పరిశీలించి, వ్యవసాయ అధికారులకు, ఐకెపి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతులకు తక్షణమే ధాన్యం సంచులు ఇవ్వాలని, ధాన్యం ఇచ్చిన రైతులకు 24 గంటల్లో పిపిసిలకు ఎలట్మెంట్ ఇచ్చిన బిల్లులకు ధాన్యం సంచులు పంపాలని కోరారు. ఎప్పటికప్పుడు ఏఈఓలు రిజిస్టర్లను తనిఖీ చేయాలని, ప్రభుత్వం నిర్ధేశించిన ధరకు మద్దతు ధర కల్పించాలని రైతులు కూడా నిర్దేశించిన తేమ శాతం ఉండేలా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎఈఓలు జి. శివకుమార్, జి. మాధవి, బి. మురళీకృష్ణ, ఆర్. త్రివేణి, పి. సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉషు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిబ కనపర్చిన క్రీడాకారులు

**- అభినందించిన జిల్లా క్రీడల అధికారి పరంధామరెడ్డి**



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 16 - ప్రభాతవార్త:*

ఉషు అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనపర్చారు. జాతీయ స్థాయికి ఎంపకిఐన క్రీడాకారులను జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి అ భినందించారు. ఈ నెల 9,10 తేదీల్లో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్రస్టస్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన భావన, సహస్రద్‌లు ప్రతిభ కనపర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉషు కార్యదర్శి రాచర్ల రఘు, కోశాదికారి భీమ్‌రాజ్‌లు పాల్గొన్నారు.

## ఎర్రగుంటపల్లిలో ఉద్రిక్తత

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం పంచాయతీ ఎర్రగుంటపల్లిలో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో కొంతమంది గిరిజనులు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఆక్రమించారు. వీటిని అటవీ అధికారులు తొలగించడంతో గ్రామస్థులు ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## గ్రామపంచాయితీ ఈఓకి వెల్లువెత్తిన అభినందనలు



*కల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త*

కల్లూరు గ్రామ ప్రజా సౌకర్యానికి వెంటనే స్పందిస్తున్న కల్లూరు గ్రామపంచాయితీ ఈఓ నందిశెట్టి నాగేశ్వరరావును కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభినందించారు. శనివారం మధిర రోడ్‌లో ప్రయాణీకులకు ప్రమాద భరితంగా ఉన్న మ్యాన్ హోల్ సమస్యను చరవాని ద్వారా తెలియజేస్తే వెంటనే స్పందించి మ్యాన్ హోల్ సమస్యలను పరిష్కరించడానికి కృషిచేసిన ఈవో నందిశెట్టి నాగేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, మాజీ ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిపి జొన్నలగడ్డ గోపాలస్వామి, మాజీ వార్డు మెంబర్ షేక్ అఫ్రోజ్, మేకల ప్రసాద్, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, గద్దల వెంకటేశ్వర్లు, షేక్ యాకోబియా తదితరులు పాల్గొన్నారు.

## సెంచరీ టెక్నో స్కూల్ విద్యార్థుల వన సమారాధన

*కల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త*



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కల్లూరు పట్టణంలోని సెంచరీ టెక్నో స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినీ విద్యార్థుల వన సమారాధన కార్యక్రమం మామిడి వనంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా సహపంక్తి భోజనాలు చేశారు. కరస్పాండెంట్ కృష్ణారావు ఆధ్వర్యంలో ఈ వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

*దమ్మపేట, నవంబర్ 16 ప్రభాతవార్త:*

లబ్దిదారులకు మంజూరి కాబడిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా శనివారం అందజేశారు. మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో పర్యటించిన జారె లబ్దిదారులకు మంజూరైన చెక్కులను అందించారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సాత్విక్ కథకు అత్యుత్తమ శ్రేణి బహుమతి

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త:*



బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ వారు రాష్ట్రస్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన కథల పోటీలలో అశ్వారావుపేటకు చెందిన సిద్ధాంతపు సాత్విక్ సాయికుమార్ వ్రాసిన పెద్దలమాట చద్దిమూట కథలకు అత్యుత్తమ శ్రేణి బహుమతి లభించింది. ఈ బహుమతతిని శుక్రవారం హైదరాబాద్‌లో సారస్వత పరిషత్‌కు చెందిన దేవులపల్లి రా వ ా న ం జా ా రా వు ఆడిటోరియంలో జరిగిన బాలికల సాంస్కృతికోత్సవంలో పరిషత్ కార్యదర్శి జుర్రు చెన్నయ్య అందించారు. నగదు పురస్కారం, జ్ఞాపిక, ప్రశాంశ పత్రంలతో సత్కరించారు. ఈ పోటీలకు 327 మంది విద్యార్థులు వ్రాసిన కథలు రాగా సాత్విక్ వ్రాసిన కథకు అత్యుత్తమ శ్రేణి బహుమతి లభించడం విశేషం. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఎఎస్ అధికారి కెవి రమణాచారి, శాంతాబయోటిక్స్ అధినేత పద్మభూషణ్, డాక్టర్ కె వరప్రసాద్, పరిషత్ అధ్యక్షులు ఎల్లూరి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా సాత్విక్‌కు బహుమతి రావడం పట్ల పలువురు అభినందించారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని సమస్యలే







*కారేపల్లి జూన్ 25 ప్రభాతవార్త*

చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించడంతోపాటుగర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే అంగన్వాడీ కేంద్రాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. అరకొర వసతులతో కేంద్రాలకు వచ్చే పిల్లలు నిత్యం ఇబ్బంది పడాల్సి న దుస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు ప్రభుత్వానికి మరమ్మతులు చేయాల్సి న కేంద్రాల వివరాలను పంపిన నేటి వరకు నిధులు మంజూరు కాకపోవడం పలు కేంద్రాల్లో మునుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది కనీస మోలిక సదుపాయాలైన తాగునీరు, మరుగుదొడ్లు లేకపోవడం వల్ల అంగన్వాడి సిబ్బందితోపాటు, అక్కడికి వచ్చిన గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల తాగునీటిని కూడా పిల్లలు ఇంటి నుంచి తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. చిన్నారులు గాలి, వెలుతురు లేని ఇరుకై న గదుల్లోనే చదువు కొనసాగించాల్సి వస్తుంది. చిన్నారుల ఆట, పాటలకు సరైన వసతులు లేవు. సింగరేణి మండలంలో 132 అంగన్వాడీ కేంద్రాలలో 66 కేంద్రాలకు సొంత బిల్డింగులు ఉండగా వాటిలో 24 కేంద్రాలు బాగానే ఉన్నా 33 కేంద్రాలకు మరమ్మత్తుల కోసం అధికారులకు నివేదిక అందజేశారు 27 అంగన్వాడి కేంద్రాల్లో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. కాగా 66 అంగన్వాడీ కేంద్రాలలో 44 కేంద్రాలకు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేశారు మిగతా 22 కేంద్రాలకు విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంది మండల పరిధిలోని తులసియా తండా కేంద్రంలో కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పాటు బోర్ పనిచేయకపోవడం వల్ల త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది పేరుపల్లి అంగన్వాడి కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పాటు మంచినీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం చిన్నారుల సంరక్షణకు ఇబ్బందికరంగా మారింది ఇకపోతే పేరుపల్లి అంగన్వాడీ కేంద్రం వద్ద టాయిలెట్స్ లేక ఇబ్బందుల పాలవుతున్నారు అదేవిధంగా మోకాళ్ళ వారి గుంపు అంగన్వాడి కేంద్రంకు వర్షాకాలంలో బిల్డింగు గోడకు వర్షపు నీరు నిమ్ము వేయడంతో ఇబ్బందికరంగా మారిందిసొంత భవనాలు ఉన్నా.. చాలా కేంద్రాల్లో కరెంటు సౌకర్యం లేదు. కరెంటు ఉన్న చోట ఫ్యాన్లు లేక ఎండ వేడిమికి చిన్నారులు . తల్లడిల్లి పోతున్నారు అద్దె భవనాలు, ఇరుకై న గదులు, వెలుతురు లేని చీకటి గదుల్లో చిన్నారులు సతమతమవుతున్నారు. కరెంటు, ఫ్యాన్లు లేని పరిస్థితుల్లో ఆరేళ్లలోపు చిన్నారులు అవస్థలు వర్ణణాతీతం. కొన్ని అంగన్వాడీ కేంద్రాలను ఒకే గదిలో నిర్వహిస్తూ.. అక్కడే వంట చేస్తుండటంతో గదుల్లో వేడి మరింత పెరుగుతోంది. అలాగే మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మత్తుల కోసం జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి నిధులు విడుదల కాకపోవడం ప్రధాన సమస్యగా మారింది వీటికి సంబంధించి సిడిపిఓ దయామని వివరణ అడగ్గా పలు అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులకు సంబంధించి నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే వాటికి రిపేరు చేపిస్తామన్నారు

# ఆలయాల్లో జ్వాల తోరణం జ్యోతిర్లింగార్చన

## అయ్యప్ప క్షేత్రంలో కోటి దీపోత్సవం లక్ష వొత్తులతో దీపాలు

*వైరా, నవంబర్16,ప్రభాతవార్త:*

వైరాలోని షిరిడి సాయి మందిరం ప్రసిద్ధిగాంచిన పూర్వ శివాలయం శ్రీహరిహరసుత అయ్యపనప క్షేత్రంలో జ్వాలాతోరణం జ్యోతిర్లింగాచర్చన శుక్రవారం





రాత్రి ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప క్షేత్రంలో కోటి దీపోత్స వం అత్యంత వైభవంగా నిర్వహించారు. క్షేత్రంలో 108 మంఇ మహిళలతో లక్ష వొత్తులతో దీపోత్స వం నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజు రాత్రి ఆలయాల్లో రెండు కర్రల నాటి వాటిపై అడ్డుగా మరో కర్ర పెట్టి దానిపై ఎండు గడ్డిని తోరణాలు చేశారు. ఈ గడ్డిపై నెయ్యి పోసి మంట వెలిగించారు. ఆ జ్వాల క్రింద నుంచి పల్లకిలో శివయ్యను మూడుసార్లు ఊరేగించారు. ఆ తర్వాత జ్వాల క్రింద నుంచి దాటేందుకు భక్తులు పోటీ పడ్డారు. జ్వాలాతోరణ విశిష్టతను అర్చకులు భక్తులకు వివరించారు. కార్తీక పౌర్ణమి రోజున జ్వాలాతోరణం క్రింద నడిచినప్పుడు పరమేశ్వర ఇప్పటివరకు చేసిన పాపాలు ఈ మంటలు దహనమై పోవాలి అని ఇకపై ఎలాంటి తప్పులు చేయకుండా అనుగ్రహించు అని మనస్ఫూర్తిగా నమస్కరించుకొని జ్వాలాతోరణం బస్మాని బొట్టుగా పెట్టుకుంటే భూతపేత పిశాచులు బాధలు తొలగిపోతాయని తెలిపారు. అమృతం కోసం క్షీర సముద్రాన్ని మధించినప్పుడు ముందుగా హాలాహలం బయటకు వచ్చిందని సమస్త సృష్టి నాశనం చేసే విషం నుంచి కాపాడమని దేవతలంతా పరమేశ్వరుని ప్రార్థించారని అప్పుడు పార్వతీదేవి అనుమతితో శివుడు విషం సేవించాడని ఆ సమయంలో తన భర్తకు ఎలాంటి మృత్యువు దరిచేరకూడదని భావించి జ్వాలాతోరణాన్ని నమస్కరించిందని అందుకే జ్వాలాతోరణం దాటిని చూసిన పుణ్యమని జాలాతోరణం పూర్తిగా కాలిన తర్వాత గడ్డిని తీసుకొచ్చి ఇంట్లో ధాన్యగారాల్లో పెడతారని ఈ గడ్డి ఉన్నచోట భూతపిశాచాలు అడుగు పెట్టలేవని ఈ గడ్డిని చోట సుఖశాంతులు లభిస్తాయని తెలిపారు. అనంతరం సాయి మందిరంలో జ్యోతిర్లింగార్చన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగా సత్యనారాయణ స్వామి, వాసవి దంపతులు



మాదినేని దుర్గాప్రసాద్ స్వామి, సాయి స్వామి , మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, కోశాధికారి లగడపాటి బోస్, సభ్యులు నల్లమోతు వెంకటేశ్వరరావు, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడినడ, పిల్లలమర్రి శ్రీకాంత్, వెంకటేశ్వరరావు, ఏడునూతల బుచ్చిరామారావు, అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ, పెనుగొండ రామారావు, రంగా జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధితో బాలిక మృతి

*టేకులపల్లి, ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్‌రోడ్ పంచాయతీలో సికెల్ సెల్స్ వ్యాధితో ఓ బాలిక మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.....టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ పంచాయతీకి చెందిన బోడ కోటేష్ ,దివ్య కుమారై బోడ అనూష (16) గత సంవత్స రం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఉంది. సంవత్స రం కాలం నుంచి ట్రీక్‌మెంట్ చెపించుకుంటూ వస్తున్నారు. అప్పటికి ప్లెట్లెట్స్



తగ్గుతూ ఉన్నాయి. దీంతో అనేక హస్పిటల్స్ తిరిగిన మొరుగుపడకపోవడంతో ఆరోగ్యం క్షిణించి హైదరాబాద్ ఎంఎన్‌జే హస్పిటల్ లకడికపూర్‌లో బోడ అనూష శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. బాలిక మృతితో ముత్యాలంపాడు క్రాస్‌రోడ్ పంచాయతీలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అనుషకు నివాళులు అర్పించి కుటుంబీకులను పరామర్శించారు. బేతంపూడి సొసైటి చెర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్‌రావు కుటుంబీకులకు ఆర్థికసాయం అందజేసి భరోసా కల్పించారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## హై స్కూల్ ముందు ప్రత్యక్షమైన చిరు దుకాణాలు



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 16*

ప్రభాతవార్త కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో రహదారుల కిరువైపులా లక్షలాది ంా పా యు ల వ్య యు ం తో ఏర్పాటు చేసిన డ్రైనేజీల నిర్వహణ లోప భూష్టంగా ఉండటంతో మురికి నీరు నిలువ ఉండటం కొందరు డ్రైనేజీ లను మూసి వే యు డ ం షరామామూలైంది



జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలల ముందు కొందరు రహదారి మార్గంపై బడ్డీ దుకాణాలు ఏర్పాటు చేయడంతో. ప్రతినిత్యం వివిధ పాఠశాలలు కళాశాలలకు వచ్చే విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి గతంలో మండల అధికారులు పూర్తిగా వాటిని తొలగించిన విషయం విధితమే కాగా కొన్ని నెలలు గడచిన తర్వాత మరల జిల్లా పరిషత్ హై స్కూల్ ముందు యధావిధిగా తోపుడు బండ్లు ఏర్పాటు చేసి రహదారి ఆక్రమణలు ప్రారంభించారు ఇకపోతేమండల కేంద్రమైన కారేపల్లి పంచాయతీలో పలు చోట్ల సైడ్ డ్రైయిన్లలో మురికినీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోంది. ఎంఆర్డీ ఆఫీసు నుండి బస్టాండ్ సెంటర్ తోపాటు పలు రహదారి మార్గాల్లో పదిప్రాంతాలలో మురికినీరు పూడికతో నిల్వ ఉండి పోయింది. దీంతో దుర్గంధంతో పాటు విపరీతమైన దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల సైడ్ డ్రైయిన్లు పూడిక తీసిన అనంతరం కొన్ని ప్రాంతాలలో పైపులు బ్లాక్ కావడంతో వాటి పనులు నిర్వహించలేదు. దీంతో ఇటీవల మటి చెత్త చెదారం ఖాళీ సీసాలు డ్రైయిన్లోకి చేరుకోవడంతో మురికినీరు నిలిచిపోయింది ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీ మురికి నీరు ప్రధాన రహదారి మార్గంపై ప్రవహించింది. దీంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న క్రమంలో గ్రామ పంచాయతీ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా పరిషత్ హై స్కూల్ ముందు ఆక్రమణలు తొలగించడంతోపాటు పంచాయతీ ఆధ్వర్యంలో సైడ్ డ్రైయిన్ల పూడిక తీయడంతోపాటు చెత్త చెదారం తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

## నిరంతర సాధనే లక్ష్యాలను సాధిస్తుంది

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త*

విద్యార్థులు నిరంతర సాధన చేసి చదువులో రాణిస్తూనే లక్ష్యాలను సాధించవచ్చని చైతన్య పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి యల్లారెడ్డి అన్నారు. శనివారం పాఠశా లలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ప్రజా ప్రతినిధులు, కలెక్టర్‌గా, ఎంఈవో, డీఈవో, పోలీస్ అధికారులుగా, అల్లూరి సీతారామరాజుగా వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మేరెడ్డి యల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అలంకరణ కోసం ఈ దుస్తులు వేసుకున్న వి కాకుండా గొప్ప గొప్ప నేతల, జిల్లా, రాష్ట్ర అధికారుల గురించి తెలుసుకొని రాణించాలన్నారు. చిన్ననాటి నుంచి ఉన్నతమైన ఆలోచనలతో, సాధనతో ముందుకు వెళితే విజయం చేరువవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సారెడ్డి ప్రతాప్‌రెడ్డి, శరత్, పాల్గొన్నారు.

# అన్నిరకాల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**- ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలి**

**- నవంబర్ 26న సిపిఎం మహాసభను జయప్రదం చేయండి**

*పెనుబల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త*

అన్నిరకాల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక చలమాల సూర్యనారాయణ భవన్‌లో శనివారం చిమట విశ్వనాథం అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం




ప్రకటించిన బోనస్ రూ. 500లు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామి ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలను వెంటనే అమలుచేయాలని, ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా వెంటనే చెల్లించాలని, రుణమాఫీ కాని రైతులకు తక్షణమే రెండు లక్షల రుణాలను మాఫీ చేయాలని, దేశంలో ధరల పెరుగుదల విపరీతంగా ఉందని, దీంతో పేదలపై మరింత భారం పెరుగుతుందని, నిరుద్యోగ సమస్య కూడా వెంటాడుతోందని, ప్రభుత్వ విధానాల మార్పు కోసం రానున్న కాలంలో పోరాటాలు ఉధృతం చేయడానికి నవంబర్ 26న సిపిఎం డివిజన్‌స్థాయి మహాసభలు వి.ఎం. బంజర్ సప్తపది కళ్యాణ మండపం నందు జరుగుతాయని, ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరవుతున్నారని, అలాగే సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో సిపిఎం కార్యకర్తలు 400 మంది హాజరవుతునానరని రానున్న కాలంలో సిపిఎం విధి విధానాలను ఈ మహాసభలో చర్చిస్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు,సిపిఎం మండల నాయకులు నల్లమల్ల అరుణ్‌ప్రతాప్, చలమాల నరసింహారావు, కంటే సత్యం, గుడిమెట్ల బాబు, మిట్టపల్లి నాగమణి, తడికమళ్ళ చిరంజీవి, చిలకా రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాత్ వా ర్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని దీనిలో భాగంగా ఈరోజు 52 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ పథకాలు కింద లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి చేతులు మీదగా శనివారం చెక్కులు అందించడం జరిగింది ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద కల్లూరు మండలంలో 63 మందికి 14 లక్షల 38వేల రూపాయలు చెక్కులను తల్లాడ మండలంలో 60 మందికి 14 లక్షల 70000 500 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా కళ్యాణ లక్ష్మి కింద 19 మందికి షాదీ ముబారక్



నలుగురికి 23 లక్షల రెండువేల 600 రూపాయలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్లు పాలన చేసి రాష్ట్రంలో అప్పులు కుప్పగా చేసి వెళ్లినప్పటికీ పేదల సంక్షేమ పథకాలు ఆటంకం లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు ఇది పేద ప్రజల ప్రభుత్వం అని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని మీరందరూ ఆదరించి మీరు కోరుకునే విధంగా ఈ పథకాలు అర్హులైన వారందరూ కి పథకాలు అందించడమే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందని ఎమ్మెల్యే రాగమయి ఈ సందర్భంగా గుర్తు చేశారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరు గ్యారెంటీ హామీల్లో అన్ని దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయ్య అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి సత్తుపల్లి కల్లూరు ఏఎంసి చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు గాదే చెన్నారావు కౌన్సిలర్లు మందపాటి పద్మాజ్యోతి కంటే నాగలక్ష్మి అధికారులు అనధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు

## ధాన్యాన్ని సొసైటీల ద్వారానే విక్రయించుకోవాలి



*తల్లాడ, నవంబర్ 16, ప్రభాతవార్త*

రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీల ద్వారానే విక్రయించుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ రైతులకు విజ్ఞప్తి చేశారు. శనివారం కలకొడిమ, బస్వాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సన్నరకం వరి ధాన్యం పండించిన రైతులు ప్రభుత్వం క్వింటాకు రూ. 500 బోనస్ ప్రకటించిందని, రైతులు ప్రభుత్వం నిర్దేశించిన తేమ శాతం ఉండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా దయానంద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, దిరిశాల నరసింహారావు,కాపా సుధాకర్, పైడిపల్లి రవి, దాసూరావు, ఏఈఓ త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 4 ఉద్యోగం సాధించిన అర్షద్‌కు సన్మానం



*తల్లాడ, నవంబర్ 16, ప్రభాతవార్త*

గ్రూప్ 4 ఫలితాలలో సివిల్ సప్లై శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించిన షేక్ అర్షద్‌ను మల్లారం ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కష్టపడి చదివి ఉద్యోగం సాధించి, పేద విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన అర్షద్‌ను యువత ఆదర్శంగా తీసుకుని చదువుల్లో రాణించాలని కమిటి నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా అర్షద్ మాట్లాడుతూ తండ్రి లేని లోటుని కమిటి సభ్యులు ముందుండి తనను సన్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ దస్తగిరి, షేక్ మహబూబ్ అలీ, షేక్ జానిమియా, షేక్ నాగుల్‌మీరా, షేక్ హుస్సేన్, షేక్ గఫూర్, సత్తార్ మియా, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలభారతిలో ఆర్ఆర్ మెమోరియల్ ఎగ్జిబిషన్

*తల్లాడ, నవంబర్ 16, ప్రభాతవార్త*

స్థానిక బాలభారతి విద్యాలయంలో ఆర్ఆర్ మెమోరియల్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ప్రదర్శనలో రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తల



చిత్రపటాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదరప్రసాద్, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, శశాంక యాచమనేని పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## అయ్యప్ప ఆలయంలో ఘనంగా ధ్వజారోహణం



*సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాత్ వా ర్త*

అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమాల సందర్భంగా సత్తుపల్లి శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు శనివారం ఘనంగా ద్వజారోహ ణం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ స్వామిఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం లో భాగంగా ఉదయం అయ్యగారి పేట బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి దీక్షాదారుల శరణు ఘోషలతో పాదయాత్రగా ఆలయం వద్దకు చేరుకొని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడమైనది. ఆలయ పురోహితులు వెంకట్ సురేష్ ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా వారికి ద్రోణంరాజు మల్లికార్జున శర్మ గురుస్వామి, దురిసేటి శ్రీనివాస్ గురు స్వామి సహకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు దోసపాటి అమర్ లింగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు పర్యవేక్షించగా ఆలయ ట్రస్టు సభ్యులు మామిళ్ళపల్లి హరిబాబు, పోలిశెట్టి శివకుమార్, మట్టా శివ, పర్వతనేని వేణు, చెన్నకేశవరెడ్డి, నాగళ్ళ ప్రసాద్, మాధవాచారి పలువురు దీక్షాదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూసంపూడి మహేష్ స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని తన బాధ్యతగా నిర్వహించడానికి సహకరిస్తానని తెలిపారు.

## కలెక్టర్‌పై దాడి బిఆర్ఎస్ గుండాల పనే



*సత్తుపల్లి నవంబర్ 16 ప్రభాత్ వా ర్త*

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన పదేళ్లు చూసిన ప్రజలు విస్కి వేసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలు మెచ్చే పాలన అందిస్తుంటే చూడలేక రైతుల ముసుగులో బిఆర్ఎస్ గుండా లు కలెక్టర్పై దాడి చేయడా న్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు తీవ్రంగా ఖండించారు సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్లు పాలన చేసిన కేసీఆర్ అప్పుల మయంలో కూరుకుపోయిందని ఆమె ఆరోపించారు వికారాబాద్ జిల్లాలోని ఫార్మా కంపెనీ కోసం లగచర్లలో ప్రజాభిప్రాయం కోసం కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో వెళ్లిన అధికారులపై మాజీ మంత్రి కేటీఆర్ సూచనల మేరకు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సురేష్ అనే వారి ఆధ్వర్యంలో పథకం ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబాస్ పాలు చేయడానికిరైతులు ముసుగులో బిఆర్ఎస్ గుండాలు అధికారులపై దాడి చేయటాన్ని వికీ కుట్ర పన్నారని ఎమ్మెల్యే రాగమయి ఆరోపించారు ప్రజలు మెచ్చే విధంగా కాంగ్రెస్ పాలన రాష్ట్రంలో కొనసాగుతుంటే బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ కావాలని ప్రభుత్వంపై చెడు ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు టిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్ తన తీరు మార్చుకోవాలని లేకపోతే భవిష్యత్తులో ప్రజల వారికి మరోసారి తగిన గుణపాఠం చెప్తారని ఎమ్మెల్యే రాగమయి అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుశీల రాణి సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు సత్తుపల్లి కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందు బాబు భాగం నీరజ చౌదరి కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు కౌన్సిలర్లు మందపాటి పద్మావతి జ్యోతి కంటే నాగలక్ష్మి పలువురు పాల్గొన్నారు

# పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టిన అధికారులు

## వార్త కథనానికి స్పందన..

కూసుమంచి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :



మిషన్ భగీరథ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఈ నెల 14న వార్త దినపత్రికలో 'శుద్ధజలం వృథా..జీళ్లచెరువు, గోపాలరావుపేట గ్రామాల మధ్యలో పైప్‌లైన్ లీక్' అనే శీర్షికన వార్తా కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. ఈ కథనానికి స్పందించిన అధికారులు శనివారం మరమ్మతు పనులు ప్రారంభించినట్లు ఏఈ భాస్కర్ తెలిపారు. పైపులైన్ మెయిన్ లైన్ కావడంవల్ల ప్రొక్లయినర్ సాయంతో పనులు మొదలుపెట్టామని తెలిపారు. సాధ్యమయినంత మేర తొందరగా పనులు పూర్తిచేసి నీటి సరఫరా పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు.

# సాయుధ పోరాట యోధురాలు పాటిబండ్ల రాధమ్మ మృతి



కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకురాలు, తెలంగాణ సాయుధ యోధురాలు పాటిబండ్ల రాధమ్మ (96) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.ఆమెకు ముగ్గురు కుమార్తెలు.సాయుధ తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ఆమె భారత మహిళా సమైఖ్య వ్యవస్థాపక సభ్యులలో ఒకరు.ఆమె సోదరుడు బోడేపూడి రామకోటేశ్వరరావు ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర నిర్వహించారు.ఆమె వివాహం కాంగ్రెస్ పార్టీకి చెందిన పాటిబండ్ల రామలింగయ్యతో జరిగిన ఆమె మాత్రం తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించారు.పాటిబండ్ల రాధమ్మ తన పార్దివదేహంపై ఎర్రజెండాను ఉండాలని అదే తన చివరి కోరిక అని పలు సందర్భాలలో పేర్కొన్నారు.26ఏళ్ళ క్రితం ఆమె స్వల్ప అనారోగ్యానికి గురై కోలుకున్న తర్వాత ఆమె ఒక ఎర్రజెండాను తన సొంత డబ్బులతో కొనుగోలు చేసి తన విలువైన వస్తువులతో పాటు జెండాను కూడా భద్రంగా దాచుకున్నారు.తన ప్రాణం పోయిన తర్వాత ఈ ఎర్రజెండాను తన పార్దివదేహంపై ఉంచాలని అది కూడా సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు చేతుల మీదుగా జరగాలని ఆమె తమ కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నాయకులను పువ్వాడను కోరింది.ఎవ్వరు ఎక్కడ ఉన్నా పువ్వాడ నాగేశ్వరరావు వచ్చి తన పార్దివ దేహంపై ఎర్రజజెండా కప్పిన తర్వాతే తన అంతిమ సంస్కారాలు నిర్వహించాలని కోరడంతో పాటు ఈ విషయాన్ని పువ్వాడకు కూడా తెలియజేసింది.ఆమె తుదిశ్వాస



విడిచారన్న విషయం తెలియగానే పువ్వాడ నాగేశ్వరరావు పండితాపురంకు వచ్చి ఆమె పార్ధివదేహంపై ఎర్రజెండాను ఉంచి



నివాళులర్పించారు.ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ....రాధమ్మ మృతితో విప్లవోద్యమం ఒక అంకితభావం కలిగిన, నిబద్దత కలిగిన చైతన్యవంతురాలని కోల్పోయిందన్నారు .ఇటువంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని రాధమ్మ అరుదైన వ్యక్తిత్వం భావితరాలకు స్పూర్తిగా నిలవాలన్నారు. నివాళులర్పించిన వారిలో పోటు ప్రసాద్, ఏపూరి లతాదేవి, సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు,ఏజెఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటీకాల రామకృష్ణ, సీపీఐ మండల నాయకులు ఎస్కె సలీం, శతకోటి సత్యనారాయణ, బిలుకూరు ప్రభాకర్‌రావు, జగ్గయ్య,కొమ్మినేపల్లి మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్ నాయక్, నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సాగుతున్న ఇంటింటి సర్వే

కూసుమంచి, నవంబర్ 16 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలవ్యాప్తంగా ఇంటింటి సర్వే సమగ్రంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. శనివారం మండలవ్యాప్తంగా 1629 కుటుంబాలను సర్వే చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10733 కుటుంబాలను సర్వే చేయడం జరిగిందని తెలిపారు. మండలవ్యాప్తంగా 20836 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు దాదాపు సగం పూర్తి అయినట్లు తెలిపారు.

# ఘనంగా మహాశివుడి తెప్పోత్సవం



నేలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని రాజేశ్వరపురం గ్రామం లోని శివాలయం నందు గల మహాశివుడి ఉత్సవమూర్తిని శనివారం గ్రామం వద్ద గల సాగర్ కాలువ నీటి ప్రసవాహంలో భక్తులు అత్యంత ఘనంగా తెప్పోత్సవంను నిర్వహించారు. హరహర మహాదేవ శంభోశంకర అంటూ భక్తులు శివనామ స్మరణ చేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం

నేలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి నేలకొండపల్లి లోని శ్రీకోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దాదాపు 200 మంది మహిళలు



కార్తీక దీపోత్సవంను విజయవంతంగా నిర్వహించారు. స్వామి వారి దేవాలయం నందు దీపాలు, పూలతో ఓంకారం, స్వస్తిక్ లింగాకారం, త్రిశూలం చేతితో అమర్చి ఆర్యవైశ్య మహిళలు దీపోత్సవంను ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు యర్ర నాగేశ్వరరావు, మాటూరి సుబ్రహ్మణ్యం, కొత్తా రమేష్, కందిమళ్ళ హరిబాబు, అప్పన ధనుంజయరావు, రేగూరి వాసవి, దోసపాటి కల్పన, కొత్తా భవాని, యర్ర సరస్వతి, కొత్తా కరుణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం, శ్రీకోనేరు ఆంజనేయస్వామి దేవాలయం అర్చకులు టి.మధుసూదనాచార్యలు భక్తులకు తీర్ద, ప్రసాదాలు అందచేసారు. అలాగే, స్దానిక శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయంల నందు కూడా కార్తీక దీసోత్సవంను మహిళలు, భక్తులు ఘనంగా నిర్వహించారు.

# టేకులతండాలో మంచినీటి బోరుకు మరమ్మత్తులు

కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం టేకులతండా పాఠశాల, అంగన్వాడీ కేంద్రం ఆవరణంలోని మంచినీటి బోరుకు శనివారం మరమ్మత్తు పనులు నిర్వహించారు.పంచాయితీ స్పెషలాఫీసర్ భూక్యా శంకర్ నాయక్, పంచాయితీ కార్యదర్శి బి.నాగేంద్రబాబు ఆధ్వర్యంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ రిపేరు పనులు నిర్వహించారు.దీంతో ఇక్కడ నీటీ సమస్య తొలగిపోయింది.ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ వర్కర్లు హత్తిరామ్, వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# సమాజ అభివృద్దికి పత్రికలే మూలస్దంభాలు



నేలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:

సమాజ అభివృద్దికి పత్రికలే మూలస్దభాలని అని నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్ వెల్లడించారు. జాతీయ పత్రికా దినోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణ నందు టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయన అందరికి పంచారు. ఈ సందర్బంగా డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వంకు మధ్య వారధిగా పని చేస్తున్న పత్రికలు, జర్నలిస్టులకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసర ం ఉందన్నారు. నిజాన్ని నిర్బయంగా, నిస్వార్దంగా తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న జర్నలిస్టులను సమాజం ఎప్పుడు మర్చిపోదని ఆయన చెప్పారు.జర్నలిస్టుల సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు అత్తులూరి హనుమంతరావు, పెంటమళ్ళ కోటయ్య, సివరాజు నర్సింహరావు, జర్నలిస్టులు మల్లెల ఉపేందర్, డేగల వెంకటేశ్వరరావు, మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, గొలుసు ఆంజనేయులు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ఉపేందర్, తాతా హనుమంతరావు, దండా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల మధ్య ఐక్యత పెంపొందిస్తుంది

నేలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:

క్రీడా పోటీల వలన క్రీడాకారుల మధ్య ఐక్యత పెంపొందిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి వెల్లడించారు. కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని మూడు రోజుల పాటు రాజేశ్వరపురం గ్రామం నందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్దాయి మహిళా కబడ్డీ పోటీలు శనివారం విజయవంతంగా ముగిసాయి. ఈ



సందర్బంగా ముఖ్యఅతిధి తుంబూరి దయాకర్‌రెడ్డి విజేతలకు బహుమతులను అందచేసారు. మొదటి బహుమతి విజయనగరం జిలా టీమ్‌కు రూ.50వేలు, రెండవ బహుమతి శ్రీకాకుళం జిల్లా టీమ్‌కు ఆయన అందచేసారు. అలాగే, మొత్తం ఎనిమిది బహుమతులను విజేతలకు ఆయన అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నరపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, బచ్చలకూరి నాగరాజు, కొర్లకుంట నాగేశ్వరరావు, ఒంటికొమ్ము సత్యనారాయణరెడ్డి, దండా సతీష్, రాజేశ్వరపురం మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య, గ్రామ పెద్దలు దండా నర్సింహరావు, యలమద్ది లెనిన్, దండా నవీన్, ఎస్కే.సోందుమియా, తాటికొండ రవి, బీస్ వీరయ్య, వీరవెల్లి నాగరాజు, దంతాల రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**87 పరీక్షా కేంద్రాలు**

**27 వేల 984 మంది అభ్యర్థులు**

**నేడు రెండు సెషన్స్, 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ**

**పరీక్షా కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 16, ప్రభాతవార్త

జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలను సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ నేడు, రేపు (నవంబర్ 17, 18న) నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. చింతకాని మండలం రామకృష్ణాపురంలోని సెంట్ థెరిస్సా పాఠశాల, ఖమ్మం విన్ ఫీల్డ్ పాఠశాల, ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని దరిపెల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, పెద్దతండా లోని ప్రియదర్శిని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లలో పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కోఆర్డినేటర్లు సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కోఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖాధికారులు, రూట్ అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్మెంట్, నిబంధనల మేరకు చేయాలని అన్నారు. కిటికీలు, కాంపౌండ్



వాల్ ల వద్ద ఎటువంటి తప్పులు జరగకుండా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ఫ్రిస్కింగ్ సిబ్బంది ఏర్పాటుచేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని పక్కగా పరిశీలించి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు. మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. అభ్యర్థి కి కేటాయించిన గది నెంబర్, త్రాగునీరు, టాయిలెట్లు పరీక్ష హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1230 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 530 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1230 వరకు గ్రూప్ 3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 830 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 130 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 930 గంటలకు, మధ్యాహ్నం 230 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట



బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని అన్నారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్లు స్టీఫెన్, పుల్లారావు, కిరణ్, గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అబూబ్‌మడ్‌లో ఎన్‌కౌంటర్

**ఐదుగురు మావోయిస్టులు మృతి**

**మృతుల్లో ఇద్దరు మహిళలు**

**ఆయుధాలు స్వాధీనం**

చర్ల : ప్రభాతవార్త



చత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ కాంకేర్ జిల్లాల సరిహద్దు నార్త్ అబుజ్‌మడ్ అటవి ప్రాంతంలో మావోయిస్టుల సంచరిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. భద్రతా బలగాలకు మావోయిస్టు తారసపడటంతో ఇరువురి మద్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదరుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందగా అందులో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలకు భారీగా ఆయుధాలు లభ్యమైయ్యాయి. ఇన్సాస్ ఎస్ ఎల్ ఆర్ రైఫిల్‌తో సహా పెద్ద మొత్తంలో ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. మావోలు జరిపిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. గాయపడిన వారిని మెరుగైన వైద్య చికిత్స కోసం హుటాహుటిన వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. గాయడిన దీళిబి కానిస్టేబుల్ హీర్మాన్ యాదవ్ బస్తర్ ఫైటర్ కంకేర్ జిల్లా కానిస్టేబుల్ ఖిలేశ్వర్ గావ్డే లు ఉన్నారు. ఎదరుకాల్పుల్లో మరికొంత మంది మావోయిస్టు లు గాయపడే అవకాశం ఉందని తప్పించుకున్న వారి కోసం కూబింగ్ ఆపరేషన్ చేపట్టారు.

# మావోయిస్టుల కుట్రను భగ్నం చేసిన భద్రతా బలగాలు

**భామ్రాగడ్ తాడ్‌గావ్ మధ్యలో పార్లకోట నది వంతెనపై అమర్చిన ఐఈడీలను వెలికితీత**

చర్ల : ప్రభాతవార్త

మహరాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లా బామ్రాగఢ్ తాగ్ గావ్ ప్రధాన రహదారిలో పార్లకోట నది ప్రధాన వంతెనపై భద్రాతా బలగాలను లక్ష్యం చేసుకోని మావోయిస్టులు అమర్చిన ఐఈడీలను పోలీసులు గుర్తించి వెలికితీసారు. త్వరలో మహరాష్ట్రలో విధాన సభకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల విధులకు వచ్చే బలగాలను లక్ష్యం చేసుకొని మావోయిస్టు లు భారీ శక్తివంతమైన ఐఈడిలను అమర్చారు. మావోయిస్టులు ఐఈడీలను అమర్చారని తెలుసుకున్న నిఘా వర్గాల సమాచారం మేరకు గడ్చిరోలి నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బిఎస్ ఎఫ్ సిఆర్పీఎఫ్ బిడిఎస్ బృందాలు ఘటనా ప్రాంతానికి చేరుకొని మావోయిస్టు అమర్చిన ఐఈడిలను వెలికితీసారు. ఐఈడి వెలికితీసే క్రమంలో మందుపాతర పేలింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రమాదం జరగలేదని గడ్చిరోలి పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# హింసను ప్రేరేపిస్తున్న బీఆర్ఎస్

**ధాన్యం రైతుల నుంచి మిల్లర్ల తరుగు దోపిడీని అరికట్టాం**

**ధాన్యం కొనుగోలు సాఫీగా జరుగుతోంది**

**గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల, పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

అధికారం పోయి ఏం చేయాలో చేతకాక టిఆర్ఎస్ హింసా మార్గాన్ని ఎంచుకొని ప్రభుత్వంపై, ప్రభుత్వ అధికారులపై దాడులకు ఉసిగొలుపుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పది ఏండ్లు ప్రతిపక్షంలో ఉన్నా శాంతియుత ధర్నాలు నిరసనలు తప్ప, ఏనాడు అధికారులపై దాడులకు పాల్పడలేదని తెలిపారు. ఇందుకు ఉదాహరణగా ఇటీవల కాలంలో జరిగిన లగచర్ల , ఘటన



నిదర్శనంగా కనిపిస్తుందని తెలియజేశారు. ప్రభుత్వంపై ప్రభుత్వ అధికారులపై దాడులు చేస్తే ఎంతటి వారైనా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గాందేయవాది ప్రభుత్వమని అహింసా మార్గంతోనే దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన చరిత్ర గల పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు పిచ్చి పిచ్చి ఆలోచనలు మానుకొని ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తూ ప్రజా సంక్షేమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్ రావు లు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నేడు రాష్ట్రంలో ప్రభుత్వమే మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు. ప్రతి పక్ష నాయకులు కావాలనే ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. గతంలో ధాన్యం అమ్ముకోవాలంటే ఎన్నో పాట్లు పడాల్సి వచ్చేదని కానీ నేడు రాష్ట్రంలో అలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధి విధానాలకు లోబడే సీసిఐ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారుగా 2.5లక్షల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. హింసను రెచ్చగొట్టే విధంగా హరీష్ ఒక దారిలో కేటీఆర్ ఒక దారిలో దూస్కుపోతున్నారని ఎద్దేవా చేశారు. ఈ విధమైన ధోరణి సమాజానికి అంత మంచిది కాదని ఇప్పటికే ప్రజలు తన్ని తరిమేసారని కేటీఆర్, హరీష్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. కొత్తా సీతారాములు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ధాన్యానికి, బస్తాలు లేక కొన్న ధాన్యాన్ని సరి అయిన టైమ్ లో కాంటాలు వేయలేక, దిగుమతులు లేక రైతులు నానా అవస్థలు పడ్డారని, రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేశారని రైతులు కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఉన్నారని అన్నారు, పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మా పార్టీ అనుకున్న విధంగానే అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న హామీలు అన్ని ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు పోతున్నామని ఇది ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు విష ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా వీటీది సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్, ఓీది సెల్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, గుదిపూడి వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.